ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY







చలి మంటలు మొదలు..

గాలి పీల్చినా.. ప్రమాదకరమే..

| ప్రాంతం | ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ |
|---|---|
| రాజమహేంద్రవరం (పేపర్‌మిల్లు) | 115 |
| రాజమహేంద్రవరం (ఏవీరోడ్డు) | 107 |
| రాజమహేంద్రవరం (లాలాచెరువు) | 87 |
| కాకినాడ (రమణయ్యపేట) | 101 |
| కాకినాడ (లైట్‌హౌస్) | 102 |
| కాకినాడ (సాలిపేట) | 108 |



నాణ్యత ఇంతేనా సార్..

కొవ్వూరు వైపు కొన్ని గంటల్లోనే ముక్కలైన గడ్డరు

# హడావుడి చేసినంత సేపు లేదు!

- రోడ్ కం రైలు బ్రిడ్జిపై విరిగిన గడ్డర్
- వేసిన కొన్ని గంటల్లోనే ఘటన
- ఐషర్ వ్యాన్ ఢీకొడితేనే ఇలా
- భారీ వాహనాలు ఏం ఆపుతాయ్
- పునాది పటిష్టంగా లేదని నిర్ధారణ
- సర్కారు పనులంటే ఇంతే మరి

కొవ్వూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : సర్కారు పనులు ఎంత నాణ్యతగా చేస్తారో చెప్పడానికి ఇదొక చిన్న ఉదాహరణ.ఎంతో కాలంగా కొవ్వూరు రోడ్డు కం రైలు బ్రిడ్జిపై గడ్డర్లు ఏర్పాటు చేస్తామని అధికారులు హడావుడి చేశారు.ఈ నెల 21వ తేదీన రైల్వేశాఖ ఆధ్వర్యంలో గడ్డర్లు ఏర్పాటు చేశారు.ఇక భారీ వాహనాలు రావడానికి వీలుండదని అంతా చెప్పుకొచ్చారు.అయితే కొన్ని గంటల్లోనే ఆ గడ్డర్లు రెండు ముక్కలయ్యాయి. నాణ్యత తీసికట్టుగా మారింది. కొవ్వూరు, రాజమహేంద్రవరంలను కలుపుతూ అఖండ గోదావరిపై నిర్మించిన రోడ్డు కం రైలు బ్రిడ్జి భద్రత దృష్ట్యా రైల్వే శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గడ్డరు 24 గంటలు నిలవలేదు.రోడ్డు కం రైలు బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో చాలాకాలంగా వంతెనపై భారీ వాహనాలు నిషేధించారు.భారీ వాహనాలు రాకపోకలు సాగించకుండా గతంలో ఆర్‌అండ్‌బీ అధికారుల ఆధ్వర్యంలో చాలాసార్లు ఐరన్ రాడ్లతో గడ్డర్లు ఏర్పాటు చేశారు. అంత నాణ్యతగా లేకపోవడంతో వేసిన కొన్ని రోజులకు వాహనాలు ఢీకొని విరిగిపడి పోవడం తదితర కారణాలతో ఇటీవల గడ్డరు ఏర్పాటు చేయడం మానుకున్నారు.ఇదే అదనుగా వంతెనపై భారీ వాహనాలు యథేచ్ఛగా తిరుగుతుండడంతో స్పందించిన అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రైల్వే అధికారులు రంగంలో దిగారు.గత నెల రోజులుగా భారీ ఐరన్ రాడ్లు తీసుకువచ్చి రోడ్డు కం రైలు బ్రిడ్జి కొవ్వూరు వైపు భారీ వాహనాలు రాకుండా గడ్డర్లు ఏర్పాటు చేశారు. ఈ నెల 21వ తేదీన పూర్తిస్థాయిలో గడ్డరు నిలబెట్టి, రంగులు వేశారు. ఇక భారీ వాహనాలు తిరగడానికి వీలుండదని అంతా అనుకున్నారు. (గడ్డర్లు నిలబెట్టిన అదేరోజు రాత్రి) కొన్ని గంటలకే ఐషర్ వ్యాన్ ఢీకొనడంతో గడ్డరు విడిపోయి విరిగి ముక్కలైంది.ఈ నెల 21వ తేదీ రాత్రి కొవ్వూరు నుంచి రాజమహేంద్రవరం వైపు వెళుతున్న ఐషర్ వ్యాన్ గడ్డరును ఢీకొట్టింది. దీంతో కొవ్వూరులో ఎడమవైపు గడ్డరు బేస్‌మెంటు పటిష్టంగా లేక పైకిలేచి విరిగిపోయింది. పోలీసులు ముందస్తు జాగ్రత్తగా విరిగిన గడ్డరును తొలగించి రోడ్డు మార్జిన్‌లో పెట్టారు. సమాచారం తెలుసుకున్న రాజమహేంద్రవరం (ఆర్‌పీఎఫ్) రైల్వే ఇన్‌స్పెక్టర్ సైదయ్య, ఎస్‌ఐ ఎల్.విశ్వనాథ్ సంఘటనా స్థలానికి చేరుకుని గడ్డరును పరిశీలించారు. ఆర్ అండ్ బీ అధికారులతో చర్చించి గడ్డర్‌ను మరింత పటిష్టంగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.గడ్డరుఏర్పాటుతో పాటు రోడ్డు కం రైలు బ్రిడ్జి టోల్‌గేట్ సెంటర్‌లో సీసీ కెమెరాలు,పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి వంతెనపై భారీ వాహనాలు రాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



తెలవారదేమీ స్వామీ : అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట-ఆలమూరు రోడ్డులో శుక్రవారం ఉదయం 8 గంటలకు మంచుదుప్పటి..

# గజ..గజ



## పడిపోతున్న ఉష్ణోగ్రతలు

- ఉమ్మడి జిల్లాలో చలి తీవ్రత
- వణికిస్తున్న వాతావరణం
- కనిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు
- 14 డిగ్రీలకు పడిపోయిన వైనం
- సాయంత్రం మొదలు.. రాత్రి తీవ్రం
- మంచుతో అర్ధరాత్రి ఇబ్బందులు
- వ్యాధులతో జనం సతమతం
- జాగ్రత్తలు పాటించాల్సిందే

**14..15..16.. 19..20.. మన దగ్గరా ఈ ఉష్ణోగ్రతలు.. అవును చూస్తే ఆశ్చర్యంగా ఉంది కదూ.. ఈ ఏడాది చలి తీవ్రత అంతలా పెరిగింది మరి. చిన్న పెద్ద తేడా లేదు అంతా చలికి గజగజ వణికిపోతున్నారు. మళ్లీ ఆ పాత రోజులు గుర్తు చేసుకుంటున్నారు.. చాలా ప్రాంతాల్లో చలిమంట వేసుకుని కాగుతున్నారు.. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. వాతావరణ మార్పుల కారణంగా సూర్యోదయం ఆలస్యం కావడంతో రోజు ప్రారంభం ఆలస్యమవు తోంది. సాయంత్రం సూర్యాస్తమయం త్వరగా అయి పోతుండడంతో 5 గంటలకే చీకటి పడిపోతోంది. సాయంత్రం నుంచే చలి ఆరంభం కావడంతో జనం బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. అర్ధరాత్రి నుంచే ఎక్కడికక్కడ మంచు అలుముకుంటోంది. ఉదయం సూర్యోదయమైనా మంచు దుప్పటి కప్పేసి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. చలి తీవ్రత, వాతావరణంలో మార్పులతో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయి. దీంతో జనం ఇదేం ఛీ..జన్ అంటూ నిట్టూర్చుతున్నారు.**




(పిఠాపురం - ఆంధ్రజ్యోతి)

శీతాకాలం ప్రారంభమైన తొలి నెలలోనే చలి పులి పంజా విసురుతోంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, అల్లూరి జిల్లాల్లో ఎన్నడూ లేని విధంగా ఉష్ణోగ్రతలు పడిపోయాయి. చలిగాలుల తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు చలికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రాత్రి 11 గంటల వరకూ రద్దీగా ఉండే రహదారులు 8 గంటలకే నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉదయం ఎండ వచ్చే వరకూ ప్రజలు రోడ్లపైకి రావడం లేదు. చలితో పాటు పొగమంచు ప్రభావం అధికంగా ఉంది. వాతావరణ మార్పులతో జ్వరాలు, దగ్గు, జలుబు తదితర రోగాలతో బాధపడుతున్న వారి సంఖ్య అధికమవుతోంది.

### కనిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు

శీతాకాలంలో సాధారణంగా డిసెంబరునెలలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. అప్పుడే చలితీవ్రత గణనీయంగా పెరుగుతుంది. జనవరి నెలలోనూ అధికంగా ఉంటుంది. ఈసారి అందుకు భిన్నంగా నవంబరు మూడో వారం నుంచి చలితీవ్రత పెరిగింది. రెండు, మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రత 14-20 డిగ్రీలుగా నమోదవుతుండగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు మాత్రం 29-31 డిగ్రీలు దాటడం లేదు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతూరు, మోతుగూడెం తదితర ప్రాంతాల్లో 14 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రంపచోడవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి, అడ్డతీగల తదితర ప్రాంతాల్లోను 15, 16 డిగ్రీల కనిష్ఠ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవన్నీ ఏజెన్సీలో అటవీ ప్రాంతంలో ఉండడంతో సహజంగానే ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతాయి. కానీ తూర్పుగోదావరి జిల్లా గోకవరంలో 16 డిగ్రీలు, దివాన్‌చెరువులో 18 డిగ్రీలు, గోపాలపురంలో 17 డిగ్రీలు నమోదవుతుండడంతో ప్రజలు వణికిపోతున్నారు. కొవ్వూరులో 18 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదవుతుండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కాకినాడ జిల్లా తుని, అన్నవరంలలో 18 డిగ్రీలు, కోనసీమ జిల్లా రావులపాలెం, యానాంలో 19 డిగ్రీల కనిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం నగరాల్లోను ఉష్ణోగ్రతలు కనిష్ఠానికి పడిపోయాయి. ఉదయం 10 గంటల వరకూ చలి తీవ్రత కొనసాగుతుండగా సాయంత్రం 4 గంటలకు చలిగాలులు వీయడం ఆరంభమవుతోంది. దీంతో రోజువారీ ఉదయమే విధులకు హాజరయ్యే ఉద్యోగులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు తప్పడంలేదు. చలి తీవ్రతతోపాటు పొగమంచు ప్రభావం గణనీయంగా పెరిగింది. రాత్రి 7 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకూ పొగమంచు తగ్గడం లేదు. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురిస్తే ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే ప్రమాదం ఉంది. మంచు కారణంగా అర్ధరాత్రి హైవే మూసుకుపోతోంది.




### పెరిగిపోయిన ఏక్యూఐ

తీవ్రమైన చలి, మంచు కారణంగా ఉమ్మడి జిల్లాలోని ప్రధాన నగరాలైన కాకినాడ, రాజమహేంద్రవరంల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పెరిగిపోయింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) అంటే గాలిలో ఉండే నాణ్యత.. దీని రీడింగ్‌ను కాలుష్య నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు తీస్తుంటారు. ఇది 1-50 మధ్య ఉంటే గాలి నాణ్యత సురక్షితంగా ఉన్నట్టు లెక్క. ఇది 50-100 మధ్య ఉంటే సంతృప్తికరంగా మాత్రమే ఉన్నట్టు. కానీ 100-200 మధ్యలో ఉంటే మోడరేట్ (ఆందోళనకరస్థాయి)లో ఉన్నట్టు పరిగణిస్తారు.కాకినాడలోని సాలి పేటలో ఏక్యూఐ స్థాయి అత్యధికంగా 108 వరకు ఉంది. రాజమహేంద్ర వరం లోని పేపరుమిల్లు వద్ద 115 వరకు ఉంది. ఈ గణాంకాలు ఆయా నగరాల్లో ఆందోళనకరంగా ఉన్నాయి. నగరాల్లో కాలుష్యం ఎక్కువగా ఉండడమే వీటి పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.



### ఉన్ని దుస్తులకు డిమాండ్

కార్పొరేషన్(కాకినాడ), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో స్వెట్టర్లు, మంకీ క్యాప్‌ల అమ్మకాలు జోరందుకున్నాయి. ఒడిశా, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్,పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల నుంచే కాకుండా నేపాల్ నుంచి వచ్చిన వ్యాపారులు కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం తదితర నగరాల్లో రోడ్లపై దుకాణాలు ఏర్పాటు చేసుకుని విక్రయిస్తున్నారు. చిన్నపిల్లలకు స్వెటర్లు రూ.200 నుంచి రూ.300 మధ్య, పెద్దవారికి రూ.300 నుంచి రూ.400 లభ్యమవుతున్నాయి.రగ్గుల ధరలు రూ.350 నుంచి రూ.600 వరకు ఉన్నాయి. మంకీ క్యాప్‌లు రూ.50 నుంచి రూ.100 మధ్య దొరుకుతున్నాయి.

### పెరుగుతున్న జ్వరాలు

చలితీవ్రత, వాతావరణ మార్పుల కారణంగా వైరల్ జ్వరాలతోపాటు దగ్గు, రొంప, గొంతునొప్పి, వంటి నొప్పులు వంటి లక్షణాలతో ఆస్పత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. చలిలో తిరిగేవారు కళ్లమంటలతో ఒంటిపై దురద, ఎలర్జీ వంటి లక్షణాలతో బాధపడుతున్నారు. ముఖానికి రక్షణ లేకుండా బయట తిరిగే వారిలో ఇది అధికంగా కనిపిస్తోంది. కొందరికి కళ్ల వెంబడి నీరు కారుతుండడం, కళ్లు దురద తీవ్రంగా ఉండడం తదితర లక్షణాలు కనిపిస్తున్నాయి. చిన్నారుల్లో జ్వరం, రొంప, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. కొందరు చిన్నారులు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

### ఉష్ణోగ్రతలు ఇలా..

| ప్రాంతం | కనిష్ఠం | గరిష్ఠం |
|---|---|---|
| చింతూరు | 14 | 31 |
| మోతుగూడెం | 14 | 31 |
| రంపచోడవరం | 15 | 29 |
| మారేడుమిల్లి | 15 | 29 |
| రాజవొమ్మంగి | 16 | 31 |
| గోకవరం | 16 | 31 |
| అడ్డతీగల | 16 | 31 |
| గోపాలపురం | 17 | 31 |
| కొవ్వూరు | 18 | 29 |
| రాజమహేంద్రవరం | 18 | 28 |
| దివాన్‌చెరువు | 18 | 32 |
| అన్నవరం | 18 | 31 |
| తుని | 18 | 31 |
| కాకినాడ | 19 | 31 |
| జగ్గంపేట | 19 | 31 |
| మండపేట | 19 | 32 |
| యానాం | 19 | 31 |
| రావులపాలెం | 19 | 32 |
| సామర్లకోట | 19 | 31 |
| పిఠాపురం | 19 | 31 |
| రాజోలు | 20 | 31 |
| అమలాపురం | 20 | 31 |

**ప్రమాదకరం.. డాక్టర్ సూర్యకుమారి, పల్మనాలజీ, జీజీహెచ్ కాకినాడ**



చలికాలం ప్రమాదకారి.. అనారోగ్య రుగ్మతలకు గురయ్యే అవకాశం ఉంది. ఆస్తమా రోగులు.. శ్వాసకోస సంబంధిత సమస్యలు ఉన్నవారికి న్యూమోనియా ఎక్కువగా వస్తుంది. చలికాలంలో పొగమంచుతో సమస్య ఉంటుంది. ముందుగా జలుబు, దగ్గు, తర్వాత జ్వరం వంటి లక్షణాలుంటాయి. వాయు, జల కాలుష్యం ఉంటే సులువుగా ఈ వ్యాధులు సోకుతాయి. అప్రమత్తతోనే చలికాలంలో పలు రకాల అనారోగ్య రుగ్మతల నుంచి ఆరోగ్యం కాపాడుకోవచ్చు.

# రైతులను ఇబ్బంది పెట్టవద్దు

## ఆర్‌బీకే పరిశీలనలో సివిల్ సప్లయిస్ ఎండీ మలజీర్ జిలాని సామూర్



అనంతపల్లిలో రైతుతో మాట్లాడుతున్న సివిల్ సప్లయిస్ ఎండీ మలజీర్ జిలాని సామూర్

నల్లజర్ల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం సేకరణ విషయంలో ఎటువంటి ఇబ్బందుల్లేకుండా రైతులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని సివిల్ సప్లయిస్ ఎండీ మలజీర్ జిలాని సామూర్‌అన్నారు.అనంతపల్లిలో శుక్రవారం రైతు భరోసా కేంద్రంతో పాటు రైస్ మిల్లును తనిఖీ చేశారు. ఇబ్బందులకు ఆయన నేరుగా రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా కేంద్రం సిబ్బంది , రైస్ మిల్లర్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. రైతులకు సకాలంలో సంచులు అందించి రైతు లు కోరుకున్న మిల్లుకు తరలించే విధంగా ఆర్‌బీకే సిబ్బంది పని చేయాలన్నారు. రైతులకు గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు.ధాన్యం కొనుగోలు చేసిన 24 గం టల్లోనే రైతులకు తమ ఖాతాలో సొమ్ములు జమ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జెసీ చిన్న రాముడు, డీఎస్‌వో ప్రసాద్, జిల్లా సివిల్ సప్లయిస్ డీఎం రాధిక, ఏఎస్‌వో నాగాంజనేయులు, సివిల్ సప్లయిస్ డీటీ సత్యనారాయణ రాజు పాల్గొన్నారు



## రేపు రుడా చైర్మన్‌గా బీవీఆర్ ప్రమాణ స్వీకారం

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌లు నాకు అప్పగించిన రుడా చైర్మన్ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. రాజమహేంద్రవరం ప్రియాంక గార్డెన్స్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. రెండేళ్ల కిందట తమ నాయకుడు చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరానన్నారు. అప్పుడు రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జిగా తనను నియమించారని చెప్పారు. 1983 నుంచి రాజకీయాల్లో ఉన్న నా తండ్రి స్ఫూర్తితో రాజకీయాలకు వచ్చానన్నారు. ప్రజల అభిమానమే తన ఆస్తి అన్నారు. తనకు రుడా చైర్మన్ పదవి రావడానికి సహకరించిన ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలందరికి ధన్యవాదాలు తెలిపారు. రుడా చైర్మన్‌గా ఈ నెల 24న చెరుకూరి కల్యాణ మండపంలో ప్రమాణస్వీకారం చేస్తున్నానన్నారు.రుడాలోపాలు సరిచేసి పారదర్శక పాలన అందిస్తామన్నారు.



# రీచ్‌లలో ఆగని దోపిడీ

- తెరుచుకున్న తీపర్రు ర్యాంప్
- అదనంగా చెల్లిస్తేనే ఇసుక
- వేమగిరి ర్యాంపులోనూ ఇంతే

పెరవలి,నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఇసుక మామూళ్లు ఆగడంలేదు.. దొరికినకాడికి దోచేస్తున్నారు.అందినకాడికి లాగేస్తున్నారు. గోదావరికి నీరు రావడంతో గత వారం రోజులుగా మూసుకుపోయిన తీపర్రు ఇసుక ర్యాంప్ శుక్రవారం తెరుచుకుంది. ఈ మేరకు శుక్రవారం ట్రాక్టర్ల ద్వారా ఉచిత ఇసుక ఎగుమతి చేశారు. అదే విధంగా స్టాక్ పాయింట్‌లోకి ఇసుక తోలారు.లారీలకు మాత్రం ఎగుమతులు చేయలేదు. నీరు మరింత లాగితే మరిన్ని ట్రాక్టర్లకు, లారీలకు ఎగుమతులు చేస్తామని సంబంధిత కాంట్రాక్టర్ తెలిపారు. ట్రాక్టర్ల వద్ద ఎక్కువ సొమ్ము వసూలు చేస్తున్నట్టు పలువురు ట్రాక్టర్ డ్రైవర్లు ఆరోపించారు. ఒక్కొక్క ట్రాక్టర్ వద్ద రూ.500 వసూలు చేయాల్సి ఉండగా రూ.700లకు పైగా వసూలు చేస్తున్నట్టు తెలిపారు.

### అదనంగా సొమ్ములు వసూలు
### యాదల స్టాలిన్, సర్పంచ్

కడియం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉచిత ఇసుక వినియోగదారులను దళారులు మోసం చేస్తున్నారని జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్‌చంద్రస్టాలిన్ ఆరోపించారు.ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడారు. గ్రామానికి చెందిన ఓ వినియోగదారుడు వేమగిరి ర్యాంపునకు వెళ్లి 20 టన్నుల ఇసుకను ఖరీదు చేస్తే.. 20 టన్నులు లోడింగ్ చేశారని, టన్నుకు రూ.350 చొప్పున రూ.7 వేలు చెల్లించి ఇసుక తీసుకువచ్చాడన్నారు. కేవలం 10 టన్నులకు మాత్రమే బిల్లు ఇచ్చారన్నారు. దీంతో పాటు లారీ చార్జీలు అదనం అని తెలిపారు.ర్యాంపులో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు విరుద్ధంగా ఇక్కడ ఇసుక టన్నుకు రూ.350 చొప్పున వసూలు చేస్తున్నారన్నారు. ఎక్కడా ఇసుక దోపిడీ ఆగడంలేదని తెలిపారు. వినియోగదారులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

# అర్జీల పరిష్కారం..అధికారుల బాధ్యత

## పీజీఆర్ఎస్ జిల్లా నోడల్ అధికారి వీణాదేవి




సమావేశంలో మాట్లాడుతున్న వీణాదేవి

కొవ్వూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ప్రతి సోమవారం మండల కేంద్రాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీలను బాధ్యతగా పరిష్కరించాలని పీజీఆర్ఎస్ జిల్లా నోడల్ అధికారి పి. వీణాదేవి అన్నారు. కొవ్వూరు మండల పరిషత్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని 9 మండలాలకు చెందిన మండల స్థాయి అధికారులకు పీజీఆర్ఎస్‌పై ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. కొవ్వూరు డివిజన్ డీఎల్‌డీవో అల్లం శ్రీవారెడ్డి పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్‌పై అవగాహన కల్పించారు. సమస్యను బట్టి 3 రోజుల నుంచి 90 రోజుల వ్యవధిలో సమస్య పరిష్కరించాలన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన సమస్యలు పరిష్కారానికి సంబంధించి 100 శాతం ఆడిట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. వాటిలో నోడల్ అధికారి 10 శాతం, సంబంధిత శాఖల హెచ్‌వోడీలు 10 శాతం ఆడిట్ చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. సుశీల, మునిసిపల్ మేనేజర్ ఎం. సాయిబాబు, కొవ్వూరు డివిజన్ పరిధిలోని 9 మండలాలకు చెందిన వివిధ ప్రభుత్వశాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# యూపీఎస్సీ సాధించారు..





**పట్టుదల ఉంటే కానిది లేదు.. సాధించాలనే లక్ష్యం ఉంటే సాధ్యం కానిది లేదని ఇద్దరు విద్యార్థులు నిరూపించారు.. శుక్రవారం విడుదలైన యూపీఎస్సీ ఫలితాల్లో 12, 65 ర్యాంకులను సాధించి తామేంటో నిరూపించుకున్నారు.. రాజమహేంద్రవరానికి చెందిన బోళ్ల ఉష్ణీష్ నందన్, బొమ్మూరుకు చెందిన ప్రగతి చిన్న వయసులోనే ఈ ఘనత సాధించారు.. తమ కలలను నిజం చేసుకున్నారు.. గతేడాది ఉష్ణీష్ నందన్ 71వ ర్యాంక్ సాధించి శిక్షణలో ఉన్నాడు.. మరింత మెరుగైన ర్యాంక్ సాధించి యూపీఎస్సీ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఎంపికయ్యాడు. ప్రగతి ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికం ఇంజనీరింగ్ విభాగంలో ఎంపికైంది.** -6లో

### మునికూడలి ఉపసర్పంచ్ రాజీనామా



సీతానగరం,నవంబర్ 22 (ఆంధ్ర జ్యోతి) : మునికూడలి ఉపసర్పంచ్ ముప్పిడి సురేష్ తన ఉప సర్పంచ్ పదవి,వైసీపీ క్రియాశీలక సభ్యత్వానికి శుక్ర వారం రాజీనామా చేశారు. ఈ మేరకు సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోను కలిసి ఉపసర్పంచ్ పదవికి సంబంధించిన రాజీనామా లేఖ అందజేశారు.వార్డు మెంబరుగాకొనసాగుతానన్నారు.

ధవళేశ్వరంలో మత మార్పిడి కలకలం

సత్యదేవ నామసర్మణతో మార్మోగిన రత్నగిరి

వాళ్లకు.. మళ్లీ పెళ్లి! 7

వీఆర్‌కు రామచంద్రపురం సీఐ అశోక్‌కుమార్? 6

## మన్యం అయోధ్య..

# తడికవాగు

**నిత్యం రామనామ స్మరణే.. ఆ ఊరంతా కాషాయ వస్త్రధారులే**

**మద్యం సేవించరు.. మాంసం ముట్టరు**



తడికవాగులో వరి పొలాలు








తడికవాగు గ్రామం.. రామాలయంలో పూజ.. గ్రామస్తులు

తడికవాగు.. మన్యం అయోధ్యగా పిలవబడే చిన్న గిరిజన గ్రామం. ఆ ఊరంతా రామభక్తులే. వారిలో ఏ ఒక్కరు మద్యం సేవించరు. మాంసం ముట్టరు. వేకువనే రామనామస్మరణతో ప్రారంభమై తిరిగి రాత్రి రామజపంతోనే దినచర్య ముగుస్తుంది. అంతేకాదు ఏడాది పొడవునా కాషాయ వస్త్రాలనే ధరిస్తుంటారు. నిత్యం ప్రవహించే తడికవాగు పక్కనే ఆ గ్రామం ఉండడంతో తడికవాగుగా ఆ గ్రామాన్ని పిలుస్తుంటారు. మండల కేంద్రమైన చింతూరుకు 37 కిలోమీటర్ల దూరంలో ఈ గ్రామం ఉంది. వ్యవసాయమే జీవనోపాధి. మొత్తంగా 13 కుటుంబాలే అక్కడ ఉన్నాయి. వారిది ఓ గిరిజన తెగ. కొన్నేళ్ల కిందటే గ్రామస్తులంతా చిన్న రామమందిరాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వేకువనే స్నానమాచరించి రామమందిరం వద్దకు చేరుకొని పూజలు జరుపుకోవడం ఆనవాయితీ. ఆ తర్వాత భోజనం చేసి వ్యవసాయ పనులకు ఉపక్రమిస్తారు. పొద్దుపోయాక వ్యవసాయ పనులు ముగించుకొని తిరిగి స్నానమాచరించి మరోమారు రామమందిరం వద్దకు చేరుకొని పూజా కార్యక్రమాలు చేపడతారు. తడికవాగులో ఏ ఒక్కరూ కూడా మాంసం ముట్టరు. మద్యం సేవించరు. నిత్యరామనామ స్మరణలో ఉండడమే అందుకు కారణమంటారు వారు. తామంతా హిందువులే కావడంతో రామనామస్మరణ తప్ప మరో వ్యాపకం తమ దరి చేరదంటారు.

**● భద్రాద్రికి పాదయాత్ర**

ఏడాదిలో ఒక పర్యాయం తెలంగాణలోని భద్రాచలంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయానికి తడికవాగు వాసులు అందరూ పాదయాత్రతో వెళతారు. దాదాపు 107 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేస్తుంటారు.

**● సహకారంతో రామమందిరం**

డొంకరాయి, పొల్లూరు తదితర ప్రాంతాలకు చెందిన కాంట్రాక్టర్లు, ఉద్యోగుల సహకారంతో తడికవాగులో ఓ మోస్తరు రామమందిరాన్ని ఏర్పాటు చేసుకుంటున్నట్టు 'ఆంధ్రజ్యోతి'కి తడికవాగు గ్రామస్తులు తెలిపారు. వీరంతా వ్యవసాయమే ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. కాగా తమ గ్రామానికి విద్యుత్ సరఫరా లేకపోవడంతో తామంతా చీకటిలోనే మగ్గుతున్నామని, రామమందిర పూజారి బాలరాజు వాపోతున్నాడు. విద్యుత్ సరఫరా కల్పించగలిగితే రామమందిరంలో వెలుగులు నిండేవని, అదే దశలో నిత్యం రామనామస్మరణ మైకు ద్వారా తమ గ్రామమంతా విన్పించేలా ఏర్పాటుచేసుకొనేవారమని బాలరాజు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు. ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ సౌకర్యం కల్పించాలని బాలరాజు కోరుతున్నాడు.

- ఆంధ్రజ్యోతి/చింతూరు






# 'పవర్' హౌస్

**ఇక మీ ఇల్లే ఓ విద్యుదుత్పత్తి కేంద్రం**

- కేంద్ర ప్రభుత్వం రాయితీతో సౌర విద్యుత్ సులభతరం
- ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనతో తగ్గనున్న విద్యుత్ బిల్లుల భారం
- గృహ వినియోగదారులకు మాత్రమే వర్తింపు

(ఆంధ్రజ్యోతి-రాయవరం)

సహజ వనరులను రక్షించుకునేందుకు, ప్రకృతిని సంరక్షించుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో నీరు, బొగ్గు ఆధారిత విద్యుత్‌కు బదులుగా సౌర విద్యుత్ వెలుగులు గ్రామాల్లో నింపాలనే ఉద్దేశం ఒకటి. కేంద్రంలోని నరేంద్రమోదీ సర్కారు తీసుకువచ్చిన ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా విద్యుత్ వినియోగదారుల ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్‌లను కేంద్ర ప్రభుత్వం రాయితీతో అందించనుంది. ఈ పథకంలో నమోదు కావడం ద్వారా ఇంటిపై సోలార్ రూఫ్‌టాప్‌లను అమర్చుకోవడం ద్వారా వినియోగదారుడు తమకు కావాల్సిన కరెంట్‌ను వాడుకుని మిగులు విద్యుత్‌ను ప్రభుత్వానికి అందించవచ్చు. వినియోగదారుడే ఉత్పత్తిదారుడిగా మారే అవకాశం పీఎం సూర్యఘర్ యోజన ద్వారా మారే అవకాశాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయి. ప్రస్తుతం ఈ పథకాన్ని గృహోపయోగానికి వర్తింపజేస్తున్నారు. ఇళ్ల అవసరాలకు ఈ పథకం కింద లబ్ధి పొంది నెలవారీ విద్యుత్ బిల్లుల భారం వినియోగదారులకు తగ్గుతుంది.

**విద్యుదుత్పత్తి ఇలా..**

ఒక కిలో వాట్ సామర్థ్యంగల సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుచేసుకుంటే నెలకు 120 యూనిట్లు విద్యుదుత్పత్తి అవుతుంది. విద్యుత్ వినియోగదారుడికి ప్రస్తుత వినియోగదారుడికి వస్తున్న బిల్లు రూ.1000 అయితే సోలార్ ఏర్పాటు తర్వాత వచ్చే బిల్లు 338 మాత్రమే. ఏడాదికి రూ.8వేల ఆదా అవుతుందని విద్యుత్‌శాఖ అధికారులు చెబుతున్నారు. ఇంటిపై కప్పుపై కనీసం 10 చ.మీ లేదా 100 చదరపు అడుగుల స్థలంలో 1కేవీపీ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకోవచ్చు. 2 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన రూఫ్‌టాప్ ఏర్పాటుచేసుకుంటే నెలకు 240 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చు. దీనిద్వారా నెలకు రూ.2వేల విద్యుత్ బిల్లు వచ్చే వినియోగదారుడికి నెలకి రూ.333 బిల్లు వచ్చే అవకాశం ఉంటుంది. ఏడాదికి రూ.20 వేలు వినియోగదారుడికి ఆదా అవుతుంది. 3 కిలోవాట్ల రూఫ్‌టాప్ ఏర్పాటుచేసుకుంటే నెలకి 360 యూనిట్లు ఉత్పత్తి జరుగుతుంది. నెలకి రూ.3వేల బిల్లు వస్తున్న వినియోగదారుడికి ఆ బిల్లు నెలకి రూ.293కు తగ్గనుంది. దీని ద్వారా వినియోగదారుడికి రూ.32,400 ఏడాదికి ఆదా. ఈ పథకంలో లబ్ధిదారుడికి కేంద్రం నుంచి 1కిలో వాట్‌కు రూ.30వేల, 2కిలో వాట్లకు రూ. 60వేలు, 3కిలోవాట్లకు రూ.78వేల రాయితీ లభిస్తుంది.

**నమోదు ఇలా..**

ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంలో నమోదు చేసుకునేందుకు పీఎం సూర్యఘర్ యోజన యాప్‌లో, ఏపీఈపీడీసీఎల్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందులో వెండర్ల (కాంటాక్టర్లు) వివరాలు ఉంటాయి. పేరు నమోదు చేసుకున్న వ్యక్తులు తమకు నచ్చిన వారిని ఎంచుకోవచ్చు. తన ఇంటికి ఎన్ని కిలోవాట్ల మేర విద్యుత్ అవసరమో ఎంచుకుని నమోదు చేసుకోవాలి. ఒకటి, రెండు, మూడు కిలోవాట్ల వరకు వర్తింపజేస్తారు.

**మిగులు విద్యుత్‌కు నగదు చెల్లింపు**


ఇళ్లపై బిగించిన సోలార్ రూఫ్‌టాప్‌ల ద్వారా విద్యుదుత్పత్తి అవుతుంది. అక్కడి నుంచి తిరిగి ఇళ్ల సర్వీస్ తీగల నుంచి ఇంటి అవసరాలకు విద్యుత్ సరఫరా అవుతుంది. విద్యుత్ సరఫరా, వినియోగం ఎంతమేర అనేది సోలార్ యూనిట్ ద్వారా అమర్చిన ప్రత్యేక మీటర్‌లో నమోదవుతుంది. సౌర ఫలకల ద్వారా ఒక ఇంటి నుంచి ఎంతమేర విద్యుదుత్పత్తి అయ్యింది, ఎంతమేర వినియోగించారు, మిగులు విద్యుత్ ఎంత అనే లెక్కలు మీటర్‌లో నమోదవుతాయి. వినియోగదారుడు సౌరవిద్యుత్ ఉత్పత్తి కంటే అధికంగా వినియోగిస్తే వినియోగదారుడు వాడిన యూనిట్లకు బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. వినియోగదారుడికి విద్యుత్‌శాఖ అధికారులు ఆరు నెలలకు ఒకసారి లెక్కించి యూనిట్‌కు మార్కెట్ ధర ప్రస్తుతం రూ.2.90 వంతున చెల్లిస్తారు.

**వినియోగదారుడే ఉత్పత్తిదారుడు**



ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకం ద్వారా గృహ వినియోగదారుడు విద్యుదుత్పత్తిదారుడిగా మారే అవకాశం కలుగుతుంది. అధిక ప్రయోజనాలు కలిగిన సూర్యఘర్ యోజనాను సద్వినియోగం చేసుకుని ప్రజలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని తమకు నచ్చిన వెండర్ల ద్వారా సోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేసుకోవాలి. **- ఎస్.రాజబాబు, విద్యుత్‌శాఖ కోనసీమ జిల్లా ఎస్ఈ**





ఉత్తమ వాయిస్ ఆర్టిస్ట్ అవార్డును అందుకున్న రాధాకృష్ణ.. (పక్కన) నెట్‌ఫ్లిక్స్ సీఈవో మహిమాతో..

## ఉత్తమ వాయిస్ ఆర్టిస్ట్ అవార్డుకు కోనసీమ కుర్రోడు

**జాతీయ స్థాయిలో తెలుగు విభాగంలో ఎంపికైన యువకుడు**

**గోవాలో అవార్డు అందించిన నెట్‌ఫ్లిక్స్, ఎన్ఎఫ్‌డీసీ**

పి.గన్నవరం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్ఎఫ్‌డీసీ), నెట్‌ఫ్లిక్స్ సంయుక్త నిర్వహించిన ఉత్తమ వాయిస్ అవార్డుల ఎంపికలో తెలుగుభాష నుంచి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం గ్రామానికి చెందిన అడ్డగళ్ల రాధాకృష్ణ ఎంపికయ్యారు. ఇటీవలే నెట్‌ఫ్లిక్స్, ఎన్ఎఫ్‌డీసీ సంయుక్తంగా ఈనెల 21న గోవాలో నిర్వహించిన ఐఎఫ్ఎఫ్ఐ (ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా) వేదికపై ఉత్తమ వాయిస్ అవార్డును ఈయన అందుకున్నారు. ఎనిమిది భాషలకు సంబంధించి వాయిస్ ఓవర్ కళాకారుల కోసం నెట్‌ఫ్లిక్స్ ఎన్ఎఫ్‌డీసీ సంయుక్తంగా నిర్వహించిన ఎంపికల్లో దేశవ్యాప్తంగా కొన్ని వందలమంది పాల్గొనగా రెండు నెలలపాటు పరిశీలన చేసి ఇటీవలే 210 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. వారికి ఒకేరోజు దేశంలో ఏడు ప్రధాన నగరాల్లో ఎంపికలు నిర్వహించి ఎనిమిది మందిని ఉత్తమ వాయిస్ ఆర్టిస్టుల అవార్డులకు ఎంపికచేశారు. తెలుగుకు సంబంధించి అడ్డగళ్ల రాధాకృష్ణ (ఆంధ్రప్రదేశ్) ఎంపికయ్యారు. గోవాలో జరిగిన కార్యక్రమంలో ఎన్ఎఫ్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రీతుల్‌కుమార్, నెట్‌ఫ్లిక్స్ సీఈవో మహిమాలతో పాటు పలువురు ప్రతినిధులు రాధాకృష్ణను ఘనంగా సన్మానించి ఉత్తమ వాయిస్ అవార్డుతో పాటు సర్టిఫికెట్‌ను అందించారు. రాధాకృష్ణ గత కొన్నేళ్లుగా పలు తెలుగు టీవీ న్యూస్ ఛానళ్లలో పనిచేశారు. ప్రస్తుతం డిజిటల్ ఛానల్స్ ద్వారా రాజకీయ, సామాజికపరమైన డిబేట్‌లు నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయిలో ఈ అవార్డుకు ఎంపికకావడంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే ఆజాదీకి అమృత్ కహానియా వంటి ప్రాజెక్టుల్లో పనిచేసే అవకాశం కూడా లభించింది. దీంతో రాధాకృష్ణకు గ్రామస్తులతోపాటు పలువురు నేతలు అభినందనలు తెలిపారు.





మిస్టర్ పాండిచ్చేరి షోలో పాల్గొన్న యువ డాక్టర్ రఘుచంద్ర

## మిస్టర్ పాండిచ్చేరిగా యానాం యువ డాక్టర్

యానాం, నవంబరు22(ఆంధ్రజ్యోతి): కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరికి చెందిన రోటరీక్లబ్, పుదుచ్చేరి ఫ్యాషన్ మోడల్స్ టాలెంట్ సంయుక్త నిర్వహణలో మిస్టర్, మిస్, కిడ్స్ పాండిచ్చేరి-2024 పేరుతో నిర్వహించిన షోలో యానాం ప్రాంతానికి చెందిన యువడాక్టర్ విజేతగా నిలిచారు. ఇటీవల పాండిచ్చేరి రాక్‌బీచ్‌లో ఈ షో నిర్వహించారు. మూడు విభాగాల్లో జరిగిన షోలో యానాంకు చెందిన సీనియర్ పాత్రికేయుడు కేతా శివశేషుబాబు (ఫణీ), జగదాంబ దంపతుల ప్రథమ కుమారుడు డాక్టర్ కేతా రఘుచంద్ర పాల్గొని విజేత (ప్రథమస్థానం)గా నిలిచాడు. ప్రస్తుతం రఘుచంద్ర పుదుచ్చేరిలోని శ్రీవెంకటేశ్వర మెడికల్ కళాశాలలో ఎండీ జనరల్ మెడిసన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ప్రథమస్థానంలో నిలిచిన డాక్టర్ రఘుచంద్రకు మిస్టర్ పాండిచ్చేరి బ్యాడ్జ్‌తో జ్ఞాపికను అందజేశారు.

## కాకినాడ జిల్లాలో ఇసుక స్టాక్ యార్డుల టెండర్లు ఖరారు

కలెక్టరేట్(కాకినాడ), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇసుకస్టాక్ యార్డుల నిర్వహణకు టెండర్లు లాటరీ ద్వారాతీసి విజేతను ప్రకటించే ప్రక్రియ శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో జరిగింది. కాకినాడ జేసీ రాహుల్‌మీనా ఆధ్వర్యంలో లాటరీ తీసి టెండర్లను ఖరారు చేశారు. కాకినాడ రూరల్‌లో ఇసుక స్టాక్ యార్డు నిర్వహణకు ఆరుగురు టెండర్లు వేయగా మిథుల కనస్ట్రక్షన్ సంస్థ టెండర్ ఖరారైంది. గొల్లప్రోలులో యార్డు నిర్వహణకు 8టెండర్లు దాఖలుకాగా శ్రీదేవి కనస్ట్రక్షన్ ఎంపికైంది. పెద్దాపురం ఇసుక స్టాక్ యార్డు లాటరీలో ఎంపిక చేయకుండా పెండింగ్‌లో పెట్టారు. దీనికి 9మంది టెండర్లు దాఖలు చేశారు. శనివారం పెద్దాపురం యార్డుకు లాటరీ ద్వారా ఎంపిక చేస్తామని అధికారులు చెప్పారు.

## నేటి నుంచి కొనసాగనున్న రద్దీ

- రత్నగిరిపై సత్రం గదుల కోసం భారీఎత్తున సిఫార్సు లేఖలు
- తలలు పట్టుకుంటున్న సిబ్బంది

అన్నవరం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధి శనివారం నుంచి మంగళవారం వరకు రద్దీ అధికంగా ఉండనుంది. ఆదివారం సెలవుదినం కావడం, కార్తీక సోమవారం, మంగళవారం ఏకాదశి కావడంతో భక్తులు భారీసంఖ్యలో తరలిరానున్నారు. నాలుగురోజులపాటు 30వేల వ్రతాలు జరుగుతాయని అధికారులు అంచనా వేస్తూ దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఒంటిగంట నుంచి వ్రతాలు ప్రారంభించాలని ఇప్పటికే సర్క్యులర్ జారీ చేశారు. మరోపక్క దేవస్థానం అధికారులకు సత్రం గదుల కేటాయింపు కోసం అధికసంఖ్యలో సిఫార్సు లేఖలు రావడంతో గదుల కేటాయింపు కోసం ప్రొటోకాల్ సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. కార్తీక మాసం ముగియడానికి ఇంకా వారంరోజుల సమయమున్నా మంగళవారంతో చాలావరకు కార్తీకమాస హడావిడి అయిపోతుంది.

# వీఆర్‌కు రామచంద్రపురం సీఐ



సామాజిక వనసమారాధనలో మాట్లాడుతున్న సీఐ అశోక్‌కుమార్

- యూనిఫారంతో సామాజిక కార్తీక వనసమారాధనలో ప్రసంగం
- వివాదాస్పద ప్రసంగంతో చర్యలు

రామచంద్రపురం(ద్రాక్షారామ), నవంబరు22: రామచంద్రపురం సీఐ కడియాల అశోక్‌కుమార్‌ను పోలీసు ఉన్నతాధికారులు వీఆర్‌కు పంపినట్టు విశ్వసనీయ సమాచారం. గురువారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణంలో ట్రావెలర్స్ బంగ్లాలో నిర్వహించిన ఒక సామాజికవర్గ వన సమారాధనలో సీఐ అశోక్‌కుమార్ పోలీసు యూనిఫారంతో పాల్గొని ప్రసంగించారు. ఇటీవల కాకినాడలో నిర్వహించిన ఓ సామాజిక కార్తీకవన సమారాధనలో స్వల్ప ఘర్షణలు చోటుచేసుకోవడంతో రామచంద్రపురం ట్రావెలర్స్ బంగ్లావద్ద పోలీసులతో ముందస్తుగా బందోబస్తు ఏర్పాటుచేశారు. కార్తీక సమారాధన అనంతరం వేదికపై నాయకులు మాట్లాడుతుండగా సీఐ అశోక్‌కుమార్ అక్కడకు వచ్చారు. దీంతో సీఐను ఆహ్వానించారు. ప్రముఖుల ప్రసంగాల అనంతరం సీఐను వేదికపైకి పిలిచి మాట్లాలని కోరడంతో సీఐ అశోక్‌కుమార్ ప్రసంగించారు. పోలీసు యూనిఫారం వేసుకున్నాక కులమతాలు ఉండవని చెబుతూనే తన ప్రసంగం మొదలుపెట్టారు. కృష్ణా జిల్లాలో ఎక్కువ కాలం పనిచేసిన తనకు మంత్రి సుభాష్ తనకు రామచంద్రపురంలో మన అనే తత్వంతో సీఐ పనిచేసే అవకాశం కల్పించారని, అందుకు మంత్రి సుభాష్‌కు, నేను నా కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. తదుపరి తమ సామాజికవర్గం గురించి మాట్లాడుతూ భవిష్యత్తులో గోదావరి జిల్లాలో మనదే పైచేయి అవుతుందన్నారు. దీంతో పోలీసు అధికారి హోదాలో ఉండి సామాజికవర్గం గురించి మాట్లాడడం వివాదాస్పదమైంది. సామాజిక మాధ్యమాల్లో కూడా వైరల్ కావడంతో పోలీసులు ఉన్నతాధికారులు చర్యలకు దిగారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండగా పోలీసు యూనిఫారంలో ఉండి సామాజికవన సమారాధనలో పాల్గొని పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో సీఐ అశోక్‌కుమార్‌ను వీఆర్‌కు పంపినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా సీఐ అశోక్‌కుమార్ తీరుపై రామచంద్రపురం మండలం తాళ్లపొలం సర్పంచ్ కట్టా గోవిందు శుక్రవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు హర్షవర్ధన్‌కు ఫిర్యాదుచేశారు. ద్రాక్షారామ భీమేశ్వరాలయం సందర్శనకు వచ్చిన కె.హర్షవర్ధన్‌కు ఆయన ఫిర్యాదు అందజేశారు. సీఐ కఠిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ గోవిందు ఫిర్యాదుచేశారు.

**వివాదాస్పదంగా సీఐ వైఖరి**

సీఐగా బాధ్యతలు తీసుకున్నాక సీఐ అశోక్‌కుమార్ వైఖరి తరచూ విమర్శలకు తావిచ్చేవిధంగా మారింది. రామచంద్రపురంలోని ఒక సామాజికవర్గం సంఘం ఎన్నికల వ్యవహారంలో ఒకవర్గం వైపు సీఐ మద్దతుగా నిలిచారని మరో వర్గం గుర్రుగా ఉంది. ఆ సామాజిక సంఘం సమావేశాల సందర్భంగా సీఐ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులు కూడా వెళ్లాయి.

## యూపీఎస్సీ 'సివిల్ ఇంజనీరింగ్'లో..

## రాజమహేంద్రవరం కుర్రోడికి 12వ ర్యాంక్



బోళ్ల ఉష్ణీష్ నందన్

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): యూపీఎస్సీ విడుదల చేసిన ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్(ఐఈఎస్) ఫలితాల్లో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఆలిండియా స్థాయిలో రాజమహేంద్రవరం యువకుడు బోళ్ల ఉష్ణీష్ నందన్ 12వ ర్యాంక్‌ను సాధించాడు. గతేడాది ఫలితాల్లో 71వ ర్యాంక్ సాధించిన నందన్ ఈ ఏడాది 12వ ర్యాంక్ సాధించి సత్తా చాటాడు. ప్రస్తుతం అతడు పూణెలో మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్‌లో శిక్షణలో ఉన్నారు. ఈ సందర్భంగా తన ఆనందాన్ని ఆంధ్రజ్యోతితో పంచుకున్నారు. ఈ ఏడాది కష్టపడి మెరుగైన ఫలితం సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు.

## 'యూపీఎస్సీ'లో మెరిసిన బొమ్మూరు యువతి

- మోసుగంటి ప్రగతికి 65వ ర్యాంకు
- టెలీకమ్యూనికేషన్‌లో సేవలందించాలనే కోరిక: ప్రగతి
- తల్లిదండ్రులిద్దరూ ఉపాధ్యాయులే

రాజమహేంద్రవరం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం పరిధిలోని బొమ్మూరు బాలాజీపేటకు చెందిన 23 ఏళ్ల మోసుగంటి ప్రగతి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) నిర్వహించిన ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్-2024లో విజేతగా నిలిచారు. ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికం ఇంజనీరింగ్ విభాగంలో ఆమె 65వ ర్యాంకు సాధించారు. త్వరలో ఉద్యోగంలో చేరనున్నారు. ప్రగతి తల్లిదండ్రులు మోసుగంటి వెంకటేశ్వరరావు, అనిత ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు. వారి ఇద్దరు పిల్లల్లో పెద్ద అమ్మాయి ప్రణతి ఎంబీబీఎస్ చదవగా, చిన్నమ్మాయి ప్రగతి బొమ్మూరులోని సెయింట్ ఆన్స్ స్కూల్‌లో 10వ తరగతి వరకూ చదివారు. తిరుమల కాలేజీలో ఇంటర్‌చదివారు. పుదుచ్చేరిలో నిట్‌లో బీటెక్ పూర్తిచేశారు. కేవలం ఆన్‌లైన్స్ కోచింగ్ రెండో ప్రయత్నంలోనే ఆమె యూపీఎస్సీకి సెలక్టయ్యారు. మొదట ప్రయత్నంలో 1 మార్కు తేడాతో విఫలమైన ఆమె, సాధించే పట్టుదల పెంచుకుని, రెండో ప్రయత్నంలో సాధించారు. ప్రగతి విజయం సాధించడం పట్ల ఆమెతో పాటు కుటుంబమంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వీరి సొంత ఊరు అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని పి.గన్నవరం. 20 ఏళ్ల క్రితం రాజమహేంద్రవరం వచ్చారు.

**● టెలీకమ్యూనికేషన్‌లో సేవలందించాలని ఉంది: ప్రగతి**

టెలికమ్యూనికేషన్‌లో సేవలించాలని ఉందని యూపీఎస్సీ విజేత మోసుగంటి ప్రగతి అన్నారు. శుక్రవారం ఆమె ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. తాను రెండేళ్ల పాటు కష్టపడినందుకు ఫలితం దక్కిందన్నారు. ప్రభుత్వం ఏ ఉద్యోగం ఇచ్చినా పనిచేయడానికి సిద్ధమేనన్నారు. టెలీకమ్యూనికేషన్‌తోపాటు డిఫెన్స్, ఇతర శాఖల్లో కూడా అవకాశం ఉందని చెప్పారు. తాను కష్టపడి చదవడం వెనుక అమ్మ అనిత ప్రోత్సాహం, కృషి ఎక్కువ ఉందన్నారు. తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు.



ప్రగతికి స్వీట్ తినిపిస్తున్న తల్లిదండ్రులు

## జ్ఞానం అనేది భవిష్యత్ కరెన్సీ వంటిది

- జేఎన్టీయూకే ఇన్‌ఛార్జి వీసీ మురళీకృష్ణ
- ఇన్నోవేషన్ ఇన్ డ్రగ్ డిస్కవరీపై వర్క్‌షాప్

జేఎన్టీయూకే, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): జ్ఞానం అనేది భవిష్యత్ కరెన్సీ వంటిదని భారత దేశం భవిష్యత్తులో విద్యా కేంద్రంగా అవతరించనుందని జేఎన్టీయూకే ఇన్‌ఛార్జి వీసీ కేవీఎస్‌జీ మురళీకృష్ణ అన్నారు. కాకినాడ వర్సిటీలోని ఐఎస్టీలో స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, టెక్నాలజీస్, విజయవాడలోని లైలా న్యూట్రాస్యూటికల్ కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో సెనేట్ హాల్లో శుక్రవారం ఇన్నోవేషన్ ఇన్‌డ్రగ్ డిస్కవరీపై వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో వీసీ మురళీకృష్ణ ముఖ్యఅతిథిగాను, రిజిస్ట్రార్ వి.రవీంద్రనాథ్, లైలా న్యూట్రాస్యూటికల్ కంపెనీ ఆర్ అండ్‌డీ జీఎం డాక్టర్ ఏవీ కృష్ణంరాజు, ఫార్ములేషన్ డీజీఎం డాక్టర్ కిషోర్‌బాబు, ప్రత్యేకాధికారిణి కె.పద్మప్రియ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఫార్మసీ కోర్సుల విభాగాధిపతి బి.భవానీ కన్వీనర్‌గా వ్యవహరించారు. మొదటిగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించగా వీసీ మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు 63వ జాతీయ ఫార్మసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్ ఆఫ్‌ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు పోటీల్లోని విజేతలకు మెమెంటోలను అందజేశారు. ఐఐపీటీ డైరెక్టర్ డాక్టర్ బీటీకృష్ణ, రీసోర్స్ పర్సన్‌లు కృష్ణచైతన్య, శ్రీనాథ్, గాయత్రి, అనుబంధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న వీసీ మురళీకృష్ణ, అతిథులు



ప్రత్యేక వేదికపై అరటిదొప్పల నడుమ కొలువుదీరిన సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవారు

# సత్యదేవ నామస్మరణతో..
# మార్మోగిన రత్నగిరి



రత్నగిరిపై పడిపూజలో పాల్గొన్న సత్యదీక్షాపరులు, అయ్యప్ప మాలధారులు

- ఘనంగా పడిపూజ కార్యక్రమం
- అధికసంఖ్యలో హాజరైన సత్యదీక్షాపరులు, అయ్యప్ప మాలధారులు, శివస్వాములు

అన్నవరం, నవంబరు 22: అన్నవరం సత్యదేవుడి ఆలయం శుక్రవారం రాత్రి జై సత్యదేవ నామస్మరణతో మార్మోగింది. సాయంత్రం 6గంటలకు స్వామి వార్షిక కల్యాణ వేదికపై అరటిదొప్పలతో సర్వాంగ సుందరంగా ఐదు ఆలయాలుగా అలంకరించి మధ్యలో సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవారిని మరో దానిలో క్షేత్రపాలకులు సీతారాములు, శంకరుడు చిత్రపటాలను ఉంచగా గణపతిపూజతో కార్యక్రమం మొదలైంది. చైర్మన్ ఐవీ రోహిత్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. స్వామికి అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించారు. అధికసంఖ్యలో సత్యదీక్షాపరులు, అయ్యప్ప మాలధారులు, శివస్వాములు హాజరయ్యారు. చతుర్వేద పండితుల వేదాశీర్వచనాల తర్వాత తీర్థప్రసాదాలు అందజేశారు.

### నేడు సత్యదీక్షల విరమణ

27రోజులపాటు అత్యంత నియమనిష్టలతో ఆచరించిన సత్యస్వాములు నేడు దీక్షలను విరమించనున్నారు. ఆశ్వయుజ మాసంలో వచ్చే మఖ నక్షత్రంతో ప్రారంభమయ్యే ఈ దీక్షలు కార్తీకమాసంలో వచ్చే మఖ నక్షత్రంతో ముగుస్తాయి. అవకాశం లేనివారు 18 రోజులు, 9రోజులు ఆచరించారు. శనివారం మఖనక్షత్రం సందర్భంగా దీక్షలను దీక్షాపరులు విరమింపచేస్తారు. దీనికోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కొండదిగువన తొలిపావంచా వద్దనున్న కనకదుర్గ ఆలయంవద్ద అర్చకస్వాములు ఇరుముడులను కడతారు. వీటిని ఆలయానికి చేరుకుని సమర్పిస్తారు. సత్యదీక్షలను 3వేలమంది వరకు స్వీకరించడంతో వార్షిక కల్యాణవేదిక పక్కనున్న ప్రత్యేక హోమగుండంలో కొబ్బరికాయలు, ద్రవ్యాలను సమర్పిస్తారు.

### నేడు ఉచిత సామూహిక వ్రతాలు

సత్యదీక్షలు విరమించిన దీక్షాపరులకు శనివారం ఉచిత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఏర్పాటు చేశారు. వీటికోసం రెండు వ్రతమండపాలను సిద్ధం చేశారు. ఇరుముడితో దీక్ష విరమించిన భక్తులు సత్యదేవుడి దర్శనానంతరం కుటుంబసభ్యులతో సత్యదేవుడి వ్రతాలు ఆచరించుకోవచ్చు. శుక్రవారం 300మంది సత్యదీక్షాపరులు ఉచిత సామూహిక వ్రతాలు ఆచరించారు.

# వాళ్లకు 'మళ్లీ పెళ్లి'!!

- ఒడిశా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల గుర్తింపుతో అందని ప్రభుత్వ సేవలు
- చింతూరులోని అల్లిగూడెం వలస ఆదివాసీలకు సామూహిక వివాహాలు



వలస ఆదివాసీలకు సామూహిక వివాహాలు చేస్తున్న దృశ్యం

చింతూరు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఏంటి పెళ్లయిన వాళ్లకు మళ్లీ పెళ్లి అంటున్నారు.. అనుకుంటున్నారా.. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని అల్లిగూడెం వలస ఆదివాసీగ్రామం. వీరంతా ఛత్తీస్‌గడ్, ఒడిశా రాష్ట్రాల నుంచి 40ఏళ్ల క్రితం ఇక్కడకు వలస వచ్చారు. ఈ క్రమంలో ఇక్కడ జన్మించిన 14మంది యువకులకు ఇటీవల ఆదివాసీ సంప్రదాయ పద్ధతిన వివాహం జరిగింది. వీరందరూ కూడా ఛత్తీస్‌ఘడ్, ఒడిశాలకు చెందిన యువతులనే వివాహం చేసుకున్నారు. ఈ యువకులకు మన రాష్ట్రానికి చెందిన ఆధార్‌తోపాటు ఇతర గుర్తింపుకార్డులు ఉన్నాయి. కానీ, ఆ యువతులకు మాత్రం వారి రాష్ట్రాలకు చెందిన గుర్తింపు కార్డులే ఉన్నాయి. దీంతో వారికి మన రాష్ట్రానికి చెందిన ప్రభుత్వ సదుపాయాలు పొందే పరిస్థితి లేదు. నూతన జంటలకు సంబంధించి 14మంది మహిళల్లో చాలామంది గర్భం దాల్చారు. ఈ క్రమంలో వారు ప్రసవ సమయంలో ఆరోగ్యశ్రీ సేవలతోపాటు ఇతర పథకాలకు చెందిన లబ్ధి పొందే పరిస్థితి లేదు. ఇవి పొందాలంటే స్థానికత కావాలి. ఇది కావాలంటే వివాహ ధ్రువీకరణ పత్రం పొందాలి. వీరి ఇబ్బందులు గమనించిన స్థానిక తులసిపాకల ప్రాథమిక వైద్యశాల పరిధిలోని సిబ్బంది ఆ జంటలకు శుక్రవారం సామూహికంగా వివాహం జరిపించారు. ఈ మేరకు వారందరికీ వివాహ ధ్రువీకరణ పత్రాలు తీసుకునే ఏర్పాట్లను వైద్యశాఖ సిబ్బంది బాధ్యతగా తీసుకున్నారు. వివాహ ధ్రువీకరణ పత్రాల ఆధారంగా ఆ మహిళలు కూడా మన రాష్ట్ర పథకాలు అందిపుచ్చుకునే అవకాశం కలగనుంది. వివాహ కార్యక్రమంలో వైద్యశాఖ సిబ్బంది సీహెచ్‌ ముక్తేశ్వరరావు, హెచ్‌ఈవో పి.సరోజిని, కె.గంగరాజు, ఎంపీహెచ్‌ఎస్‌ వి.చిన్నలక్ష్మి, ఆశావర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 'మేం ఢిల్లీ పోలీసులం'

- కాకినాడ జిల్లా కరప మండలం విజయరాయుడుపాలెం సర్పంచ్ ఇంటికి ఫైల్స్‌తో వెళ్లిన ఇద్దరు అపరిచితులు
- అనుమానంతో నిలదీసే సరికి పలాయనం.. పోలీసులకు సమాచారమిచ్చిన సర్పంచ్

కరప, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ పోలీసులమంటూ ఇద్దరు అపరిచితులు శుక్రవారం రాత్రి కాకినాడ జిల్లా కరప మండలం విజయరాయుడుపాలెం గ్రామ సర్పంచ్ ఇంటికి వెళ్లి నానా హడావిడి చేశారు. ఢిల్లీ నుంచి వచ్చామని హిందీలో గానీ, ఇంగ్లీష్‌లో గానీ మాట్లాడాలని సూచించగా సర్పంచ్ వెలుగుబంటి సీతారామరాఘవ నిరాకరించారు. ఆ రెండు భాషలు తనకు తెలియవని, తెలుగులో మాట్లాడాలని.. దేనికోసం వచ్చారంటూ.. సర్పంచ్ వారిని ప్రశ్నించారు. దీంతో వారు తమ చేతిలో ఉన్న ఫైల్స్‌ను తిరగేసి ఏవేవో అడిగే సరికి అనుమానం వచ్చిన సర్పంచ్ కరప పోలీసులకు సమాచారం అందించారు. చుట్టుపక్కలవారు ఒక్కొక్కరుగా ఆ ఇంటికి చేరుకోవడం, కరప పోలీసులకు సర్పంచ్ ఫోన్ చేయడంతో భయపడిన ఆ ఇద్దరు అపరిచితులు బైక్ ఎక్కి అక్కడినుంచి పలాయనం చిత్తగించారు. ఇంటికి వచ్చిన వారిద్దరూ చూడడానికి ఉత్తరాది ప్రాంతానికి చెందినవారిగానే ఉన్నారని, వారి హెయిర్ క్రాప్, స్టైల్ పోలీసులు అని భ్రమించేలాగ ఉన్నాయని సర్పంచ్ రాఘవ తెలిపారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనం చూసి ఉండడంతో వారిని చూడగానే తనకు అనుమానం వచ్చిందన్నారు. సాధారణంగా ఇతర రాష్ట్రాల పోలీసులు ఏదైనా కేసు పనిమీద మరో ప్రాంతానికి వస్తే ముందుగా అక్కడి పోలీసులకు సమాచారం అందిస్తారని, స్థానిక పోలీసుల సహకారం తీసుకుని సంబంధిత వ్యక్తులను విచారిస్తారని కరప పోలీసులు చెప్పినట్టు సర్పంచ్ తెలిపారు. అపరిచిత వ్యక్తులపట్ల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కరప ఎస్‌ఐ సునీత సూచించారు.

# తీరప్రాంత మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

- ముఖ్యమంత్రి చంద్రబాబును కోరిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల కూటమి ఎమ్మెల్యేలు, నాయకులు



సీఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, నాయకులు

కాకినాడ సిటీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కోస్తా తీర ప్రాంతంలో చమురు కంపెనీల కార్యకలాపాలు, శబ్ద కాలుష్యం వల్ల మత్స్య సంపద తగ్గిపోతుండడంతో వేలాది మంది మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయారని, జిల్లాలో వాటి ప్రభావం చూపే గ్రామాల మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల కూటమి ఎమ్మెల్యేలు, నాయకులు శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. ఈ మేరకు అమరావతి సచివాలయంలో సీఎంను రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, అయితాబత్తుల ఆనందరావు, బొమ్మిడి నాగేశ్వరరావు, వేగుళ్ల జోగేశ్వరరావు, దాట్ల సుబ్బరాజు, పంతం నానాజీ కలిసి వినతిపత్రం సమర్పించారు. రిలయన్స్, జీఎస్‌పీసీ, ఓఎన్‌జీసీ తదితర చమురు సంస్థలు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌతమీ గోదావరి మొగ, చిర్రయానంవద్ద గ్యాస్ అన్వేషణ, డ్రిల్లింగ్, ఆయిల్ వెలికితీత సమయంలో మొగ ప్రభావిత మత్స్యకారు గ్రామాలకే నష్టపరిహారం చెల్లించారన్నారు. జిల్లాలో ఇంకా ప్రభావం చూపే మిగిలిన గ్రామాలకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. ముమ్మిడివరం, రామచంద్రపురం, అమలాపురం, పి.గన్నవరం, మండపేట, కొత్తపేట, కాకినాడ అర్బన్ కాకినాడ గ్రామీణం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కొన్ని ప్రభావిత గ్రామాల మత్స్యకారులకు నష్ట పరిహారం ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు నష్టపరిహారం అందేలా చేయాలని, భవిష్యత్తులో చమురు సంస్థలు కార్యకలాపాల సమయంలో ఆయా గ్రామాల మత్స్యకారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం ఎంవోయు చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి చిట్టిబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఘంటసాల వెంకటలక్ష్మి, జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ కో ఆర్డినేటర్ ప్రెసింగి ఆదినారాయణ, జనసేన కాకినాడ జిల్లా నాయకుడు మల్లాడి రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

### యానాంకు ఐదెకరాలు కేటాయించాలి

- సీఎంను కోరిన ఢిల్లీ ప్రతినిధి మల్లాడి

యానాం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): యానాం నియోజకవర్గంలోని ప్రజల అవసరాల దృష్ట్యా జిల్లాకు చెందిన ఐదెకరాల భూమిని కేటాయించాలని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు సీఎం చంద్రబాబును కోరారు. ఈ మేరకు తూర్పుగోదావరి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి సీఎం చంద్రబాబును కలిశారు. అసెంబ్లీలోని సీఎం చాంబర్‌లో భేటీ అనంతరం యానాం,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించిన అంతర్ రాష్ట్ర సమస్యలపై వినతిపత్రం అందజేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం మల్లాడి మీడియాతో మాట్లాడారు. యానాం ప్రజావసరాల నిమిత్తం జిల్లాలో ఐదెకరాల భూమిని కేటాయించాలని, కాకినాడలోని మల్లాడి సత్యలింగ నాయకర్ చారిటీస్ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, ఎవ్వరివద్ద ఎంత ఉన్నాయనేది విచారణ నిర్వహించి నివేదిక కోరాలని, ఎంతో పురాతనమైన అంతర్వేది ఆలయానికి సంబంధించి ఆలయ వారసులను ధర్మకర్తలుగా నియమించాలని కోరామన్నారు. మత్స్యకారులకు షరతులు లేకుండా నష్టపరిహారం ఇవ్వాలని కోరామన్నారు. బీసీ సంఘాల గౌరవ అధ్యక్ష హోదాలో వినతిపత్రం ఇచ్చామన్నారు.

## అభివృద్ధి పనులను అడ్డుకున్న వ్యక్తి అరెస్టు

బిక్కవోలు, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): బిక్కవోలులో అభివృద్ధి పనులను అడ్డుకున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పశువుల ఆస్పత్రి నుంచి ప్రభుత్వాస్పత్రి వరకూ ఉపాధి హామీ పథకంలో రూ.4.12లక్షలతో పంచాయతీ ఆధ్వర్యంలో సిమెంట్ రోడ్డును నిర్మిస్తున్నారు. ఈ పనులను పి.రాధాకృష్ణ అనే వ్యక్తి అడ్డుకునే ప్రయత్నం చేశాడు. అధికారులు, శానిటేషన్ సిబ్బందిని దూషించాడు. దీనిపై పంచాయతీ కార్యదర్శి టి.రోజా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి అతడిని అరెస్టు చేశారు. అతడ్ని కోర్టుకు తరలించగా 14రోజులపాటు రిమాండ్ విధించారని ఎస్‌ఐ రవిచంద్ర శుక్రవారం తెలిపారు.

## నేడు, రేపు బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు

పిఠాపురం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలోని పాతబస్టాండ్ మునిసిపల్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఈనెల 23, 24 తేదీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు జరగనున్నాయి. పిఠాపురం బాస్కెట్‌బాల్ ప్లేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన బాస్కెట్‌బాల్ జట్లు పాల్గొంటాయని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

## ఉమ్మడి జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల కార్యవర్గం

కాకినాడ సిటీ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షురాలిగా రత్నబాయి, కార్యదర్శిగా సలాదిరాజు కోశాధికారిగా కె.కిషోర్, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం భోజన విరామ సమయంలో కాకినాడలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కమిటీని ఏర్పాటుచేస్తూ ఏకగ్రీవంగా ఆమోదించారు. జిల్లా కమిటీ ఎన్నికకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు, రాష్ట్ర అసోసియేట్‌అధ్యక్షుడు జీకే వర్మ, సహాయ కార్యదర్శి ఎండీ జుల్ఫీఖర్ ఆధ్వర్యం వహించారు.

# మంత్రి లోకేశ్ చొరవతో.. నేడు స్వగ్రామానికి కువైట్ బాధిత మహిళ

గండేపల్లి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామానికి చెందిన గారా కుమారి కువైట్‌లో తాను ఎదుర్కొంటున్న బాధలను చెప్పుకుంటూ తనను తిరిగి స్వదేశానికి చేర్చాలని కోరుతూ వీడియో విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఆంధ్రజ్యోతి పత్రిక, ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో కథనాలు రావడంతో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పందించి అధికారులతో మాట్లాడి ఆమెను తిరిగి స్వదేశానికి రప్పించేందుకు అన్నిఏర్పాట్లు చేశారు. బతుకుతెరువుకోసం కువైట్ వెళ్లి అక్కడ నానా ఇబ్బందులు పడుతూ విడుదల చేసిన వీడియో రాష్ట్రవ్యాప్తంగా వైరల్ అయింది. శనివారం ఆమె తిరిగి స్వగ్రామానికి చేరుకోనున్నట్లు తెలియడంతో తల్లిదండ్రులు కనిపే సీత, అప్పారావు, పిల్లలు నాగమణి, సుబ్బలక్ష్మి, ఆనంద్ శామ్యూల్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ తల్లిని తిరిగి ఇండియాకు రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి నారా లోకేశ్ తీసుకున్న చొరవపై వారు కృతజ్ఞతలు తెలిపారు. దీనిపై వెంటనే స్పందించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి యల్లమిల్లి సర్పంచ్ నూకతట్టు నాగజ్యోతి, సుబ్బారావు అభినందనలు తెలిపారు.

## యువతి అదృశ్యంపై కేసు

పి.గన్నవరం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి):అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలంలోని వాడ్రేవుపల్లిలో యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ బి.శివకృష్ణ తెలిపారు.వివరాలిలా ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలానికి చెందిన 20ఏళ్లయువతి 16రోజులక్రితం వాడ్రేవుపల్లిలో బంధువుల ఇంటికి వచ్చింది. ఈనెల 20న రాత్రి 10గంటలకు భోజనం చేసి నిద్రపోగా అర్ధరాత్రి దాటిన తర్వాత బంధువులకు ఆమెమంచంపై కనిపించలేదు. చుట్టుపక్కల వెతికినా బంధువుల ఇళ్లవద్ద గాలించినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో బంధువు బూలా దుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

## కుమార్తె అదృశ్యంపై తల్లి ఫిర్యాదు

ముమ్మిడివరం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): భర్త నుంచి వేరుపడి కొంతకాలంగా పుట్టింట్లో ఉంటున్న తమ కుమార్తె ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని ఆమె తల్లి శుక్రవారం ముమ్మిడివరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండల సీహెచ్ గున్నేపల్లి గ్రామానికి చెందిన గాలిదేవర అనంత లక్ష్మి-త్రిమూర్తులు దంపతుల కుమార్తె కటికరెడ్డి మహాలక్ష్మి(అమ్ములు)(36) భర్తతో విడిపోయి కొంతకాలంగా తల్లిదండ్రు వద్దే ఉంటోంది. ఈ నేపథ్యంలో గురువారం తమతో చిన్నపాటి గొడవపడి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఆమె తల్లి ఫిర్యాదులో పేర్కొంది. రోజూ మహాలక్ష్మి ఆమె కుమార్తె శ్రీజను బస్సు ఎక్కించడానికి రోడ్డుపైకి వెళ్తుందని, గురువారం కూడా వెళ్లి ఉంటుందని భావించామని, ఇంటి నుంచి బయటకు వెళ్లిన తమ కుమార్తె మహాలక్ష్మి ఎంతసేపటికీ ఇంటికి తిరిగి రాలేదని, చుట్టుపక్కల బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ తెలియలేదని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు ముమ్మిడివరం ఎస్‌ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ధవళేశ్వరంలో మత మార్పిడి కలకలం

- స్నానఘాట్ వద్ద వివాదం

ధవళేశ్వరం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పుణ్యకార్తీకమాసం.. సాయంత్రం అయ్యప్పస్వాములు, శివస్వాములు గోదావరి స్నానం ఆచరించే సమయం.. ప్రతిపౌర్ణమికి నిలువెత్తు గోదావరి మాతకు హారతి ఇచ్చే ఘాట్‌లో బాప్తిజం ఇవ్వడంపై వివాదం నెలకొంది. శుక్రవారం సాయంత్రం ఒక పాస్టర్ కొందరు మహిళలతో వచ్చి స్నానఘాట్‌లో బాప్తిజం ఇవ్వడంపై అక్కడున్న కొందరు స్వాములు అభ్యంతరం వ్యక్తం చేశారు. రేవులో అన్యమత కార్యక్రమాలు నిర్వహించవద్దంటూ అడ్డుకున్నారు. దీంతో పాస్టర్ కూడా వచ్చిన మహిళలు రెచ్చగొట్టే వ్యాఖ్యలతో తాము స్నానాలు చేస్తుంటే ఫొటోలు, వీడియోలు తీస్తారా అంటూ స్వాములతో వాగ్వాదానికి దిగారు. రేవులో మత మార్పిడి చేస్తున్నారన్న సమాచారంతో స్థానికులతోపాటు ఆలయాలకు వచ్చే భక్తులు, స్వాములు రేవు వద్దకు వచ్చారు. విషయం తెలుసుకుని పోలీసులు రావడంతో పాస్టర్‌తోపాటు క్రైస్తవులు అక్కడ నుంచి వెళ్లిపోయారు. దీంతో వివాదం సద్దుమణిగింది. తదుపరి హిందూ సంఘ నాయకులు అక్కడకు వచ్చారు.హిందూ దేవాలయాల సముదాయం ఉన్న ఘాట్‌లో మత మార్పిడులకు దిగడంపై మండిపడ్డారు.

# రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



విశేష అలంకరణలో రామలింగేశ్వరస్వామి

గొల్లప్రోలు రూరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం దుర్గాడలో ప్రసిద్ధి గాంచిన ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. స్వామి, అమ్మవార్లదర్శనం కోసం భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. స్వామి, అమ్మవార్లను వరికంకుల ధాన్యంతో ప్రత్యేకంగా అలంకరించారు. సౌభాగ్య స్త్రీల ఆధ్వర్యంలో లలితా, సహస్ర నామకుంకుమార్చన, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. ఆలయ అర్చకుడు చేరుకూరి వీరబాబు, దత్తు సోదరులు సేవా సభ్యులు మాట్లాడుతూ ప్రజలందరూ ధాన్యానికి లోటులేకుండా ఉండాలని, వ్యవసాయం బాగుండాలనే ఈ పూజ నిర్వహించామన్నారు.

# మద్యం మత్తులో వృద్ధుడిపై కత్తితో దాడి

- కాజులూరు మండలం గొల్లపాలెంలో ఘటన



దాడిలో గాయపడిన మడికి అప్పారావు

కరప, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాజులూరు మండలం గొల్లపాలెంలో శుక్రవారం ఒక వృద్ధుడిపై మద్యం మత్తులో ఉన్న ఒక వ్యక్తి కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. గొల్లపాలెం పోలీసుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. గొల్లపాలెం శివారు గుండారం కాలనీకి చెందిన మడికి అప్పారావు స్థానిక మార్కెట్‌సెంటర్‌లో ఒక పలావు సెంటర్‌లో పనిచేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన పలివెల వెంకటేష్ అనే వ్యక్తి మద్యం సేవించి వచ్చి అప్పారావుతో గొడవకు దిగాడు. ఈ క్రమంలో పలావుసెంటర్‌లోని కూరగాయలు తరిగే కత్తితో అప్పారావుపై దాడిచేసి చేతిపైన, గెడ్డంపైన గాయపర్చాడు. దీంతో తీవ్ర రక్తస్రావమైన అప్పారావును చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు గొల్లపాలెం ఎస్‌ఐ ఎం.మోహన్‌కుమార్ తెలిపారు.

## అమలాపురం ఎక్సైజ్ డిపో ఈఎస్‌వో ఆకస్మిక మృతి

అమలాపురం రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఎక్సైజ్ డిపోలో పనిచేస్తున్న ఈఎస్‌వో పి.మహాత్మారాజ్(60) ఆకస్మికంగా మృతిచెందారు. ఆయన జనిపల్లి రోడ్డులో నివాసం ఉంటున్నారు. శుక్రావారం ఉదయం బయట తలుపులు వేసుకుని ఇంట్లోనే ఒంటరిగా ఉన్నారు. ఎంతకూ ఆయన బయటకు రాకపోవడం, ఫోన్ మోగుతూ ఉండడంతో స్థానికులు అమలా పురం పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. ఆయన గుండెపోటుతో మరణించి ఉండవచ్చని స్థానికులు చెబుతున్నారు. మృతునికి భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు. వీరందరికీ వివాహాలు అయ్యాయి. మృతుని భార్య రాజమహేంద్రవరంలో ఉంటున్నారు. దీంతో మహాత్మారాజ్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు రాజమహేంద్రవరం తరలించారు.

# మంజూరైన పోస్టుల భర్తీలో అవినీతి

- జీజీహెచ్ పరిపాలనా విభాగ మేనేజర్‌పై మరో ఆరోపణ

జీజీహెచ్(కాకినాడ), నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కాకినాడ జీజీహెచ్‌లో 2008, 2016, 2018 సంవత్సరాల మధ్య చేపట్టిన ప్రభుత్వ ఉద్యోగ నియామకాల ప్రక్రియ మిగుల పోస్టుల భర్తీ కేంద్రంగా అవినీతికి దారితీసింది. వివరాలోకి వెళ్తే జీవో నెంబర్లు 62, 63, 140 అనుసరించి గత ప్రభుత్వం హయాంలో పాత రిక్రూట్‌మెంట్లకు సంబంధించి మిగులు పోస్టులు భర్తీ చేయాలని ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇందుకు అనుగుణంగా ఆస్పత్రిఅధికారులు మిగులు పోస్టులను భర్తీ చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది. ఈ నేపథ్యంలో 2021, 2022 మధ్య మిగుల పోస్టుల భర్తీ ప్రక్రియ జీవోను అనుసరించి చేపట్టాల్సి ఉంది. ఇప్పటికే వివాదాల మధ్య నలుగుతున్న జీజీహెచ్ పరిపాలనా విభాగ మేనేజర్ నరసింగరావు కొవిడ్ సమయంలో మిగుల పోస్టులభర్తీలో అక్రమాలకు తెర తీయడంపై ఇప్పటికే విచారణజరుగుతోంది. అప్పట్లో పోస్టుల ఖాళీలకు సమాంతరంగా కొత్త ఉద్యోగాలను సృష్టించి మిగుల పోస్టులను భర్తీ చేయకుండా సృష్టించిన కొత్త పోస్టులకు నియామకం చేపట్టాడు. పాత నియామకాలు అని చెప్పి ట్రెజరీని కూడా మభ్యపెట్టి లేని పోస్టులను సృష్టించి జీతాలు అందేలా పావులు కదిపాడు. ఇందుకు ఒక్కో వ్యక్తినుంచి రూ.5లక్షల మేర వసూలు చేశాడని ప్రాథమికవిచారణలో తేలింది. డీఎంఈ ఆదేశాల మేరకు పరిశీలన చేపట్టగా ఈ విషయం బట్టబయలైంది. దీంతో ఈ విషయాన్ని ఆస్పత్రి వర్గాలు కలెక్టర్‌కు నివేదించడంతో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి.

# 'పాదగయ'లో అర్జున్ అవార్డు గ్రహీత పూజలు



వెన్నం జ్యోతి సురేఖను సత్కరిస్తున్న ఆలయ ఈవో

పిఠాపురం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పిఠాపురం పట్టణంలోని పాదగయ క్షేత్రాన్ని అర్జున్ అవార్డు గ్రహీత, ఆర్చరీ(విలువిద్య) ప్రపంచ చాంపియన్ వెన్నం జ్యోతి సురేఖ సందర్శించారు. ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌గా సామర్లకోటలోని శిక్షణ కేంద్రంలో సర్వేలో శిక్షణ పొందేందుకు వచ్చిన శుక్రవారం ఆమె పాదగయలోని కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామి, రాజరాజేశ్వరీదేవి, పురుహూతికా అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు క్షేత్రప్రాశస్త్యాన్ని వివరించి ఆశీర్వచనాలు అందించారు. జ్యోతి సురేఖను ఆలయ కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్ శేష వస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు.

# 'పాదగయ'లో ప్రిన్సిపల్ సెక్రటరీ పూజలు



ప్రిన్సిపల్ సెక్రటరీ హర్షవర్ధన్‌కు స్వామి, అమ్మవార్ల చిత్రపటాలను అందజేస్తున్న ఈవో

పిఠాపురం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): పిఠాపురం పాదగయ క్షేత్రాన్ని శుక్రవారం రాత్రి మైనార్టీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.హర్షవర్ధన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు క్షేత్ర విశిష్టతను ఆయనకు వివరించగా తర్వాత ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుక్కుటేశ్వరస్వామి, రాజరాజేశ్వరిదేవి, పురుహూతికా అమ్మవారు, దత్తాత్రేయ స్వామివార్లను దర్శించుకున్నారు. ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ ఆలయ మర్యాదదతలతో సత్కరించి, స్వామి, అమ్మవార్ల చిత్రపటాలు అందజేశారు.

# సైబర్ నేరాలపై అవగాహన అవసరం




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీఎస్పీ భవ్యకిశోర్

**డీఎస్పీ భవ్య కిశోర్**

ధవళేశ్వరం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని దక్షిణ మండల డీఎస్పీ భవ్యకిశోర్ అన్నారు. శుక్రవారం స్థానిక వివేకానంద ఐటీఐ కళాశాలలో స్థానిక సీఐ టి.గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎస్పీ భవ్యకిశోర్ విద్యార్థులకు సైబర్ క్రైం మోసాలు, గంజాయి, మత్తు పదార్థాల నిషేధంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు టీనేజ్ దశలో చెడు వ్యసనాలకు, మత్తుపదార్థాలకు ఆకర్షితులు కాకుండా చదువు పట్ల శ్రద్ధ కలిగి ఉండాలన్నారు. విచ్చలవిడిగా బైక్ డ్రైవింగ్ చేయడం తగదని, తగిన రికార్డులు లేకుండా వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. ఆడపిల్లలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ హరిబాబు, కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వధర్మమే సనాతన ధర్మం : నల్లమిల్లి

అనపర్తి, నవంబరు22 (ఆంధ్రజ్యోతి): స్వధర్మమే సనాతన ధర్మమని, ఆధ్యాత్మికత అంటే జీవన విధానమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం రాత్రి స్థానిక శేషగిరిరావు పేటలోని సాయిరామ్ మం దిర్‌లో ఓంశక్తి సత్సంగం ద్వితీయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. స్వధర్మాన్ని పాటిస్తూ హరిషడ్ వర్గాలను జయించడం ద్వారా భగవంతుడికి దగ్గర కావాలని సూచించారు. మాధవపట్నం త్రిశక్తి పీఠాధిపతి త్రినాథ్ ప్రసంగిస్తూ ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక తత్వాన్ని పెంపొందించుకుని రోజులో కొంత భాగాన్ని దైవ చింతన కోసం కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే నల్లమిల్లి సత్కరించారు. అలాగే ఎమ్మెల్యేగా రామకృష్ణారెడ్డి విజయం కోసం స్వామికి మాజీ జడ్పీటీసీ కర్రి శేషారత్నం మొక్కుకున్న 108 కొబ్బరికాయల మొక్కును నల్లమిల్లి చెల్లించుకున్నారు. కార్యక్రమంలో నల్లమిల్లి సూరారెడ్డి, సత్తి వెంకటరామారెడ్డి, చింతా ప్రకాశరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీఎం చంద్రబాబుకు నియోజకవర్గ సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

### సీఎంను కలిసిన ఎమ్మెల్యే నల్లమిల్లి

వెలగపూడి సచివాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కారానికి హామీ ఇచ్చారని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

# రాజానగరం అభివృద్ధికి సహకరించండి

**ఐటీ మంత్రి లోకేశ్‌కు ఎమ్మెల్యే బత్తుల వినతి**

రాజానగరం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాజానగరం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఐటీ మంత్రి లోకేశ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈమేరకు శుక్రవారం అసెంబ్లీ లాబీలో హెచ్ఆర్డీ అండ్ ఐటీ శాఖా మంత్రి లోకేశ్‌తో ఎమ్మెల్యే బత్తుల భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజానగరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. వీటిలో ప్రధానంగా రాజాన గరం, కోరుకొండ మండలాల్లో రెండు డిగ్రీ కళాశాలలు, గాడాల, పుణ్యక్షేత్రం, తుంగపాడు ప్రాంతాల్లో ఇంటర్మీడియట్ కళాశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తిచేశారు. అలాగే మధురపూడి ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాల్లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు నెలకొల్పి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని, నియోజకవర్గంలో విద్య, ఉపాధి అంశాలకు సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరినట్టు చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి గతంలో సమర్పించిన 16 అర్జీలు, వినతులు గురించి లోకేశ్‌తో చర్చించారు. గాడాల, పుణ్యక్షేత్రం, తుంగపాడు ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న ప్లస్‌టు పాఠశాలలను ఇంటర్మీడియట్ కళాశాలుగా మార్చాలని కోరామన్నారు. ఉభయ గోదావరి జిల్లాలకు తలమానికంగా ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని కోరినట్టు ఎమ్మెల్యే బత్తుల పేర్కొన్నారు. దీనిపై మంత్రి లోకేశ్ అర్జీలను పరిశీలించి ఆయా సమస్యలకు సంబంధించిన పనులు ఏస్థితిలో ఉన్నాయో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వరలో అర్జీలను పరిష్కరించి నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే బత్తుల తెలిపారు.



మంత్రి లోకేశ్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బత్తుల

### విద్యుత్ రంగానికి మహర్దశ

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ రంగానికి మహర్దశ ప్రారంభమైందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శుక్రవారం ఓ ప్రకటనలో అన్నారు. ఎన్టీపీసీ సంస్థ తన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ రంగంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చిందన్నారు. ఇంధన రంగంలో ఏపీని అగ్రగామి చేసేవిధంగా సీఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారన్నారు.

### నేటి నుంచి నన్నయలో ఈషా వాలీబాల్, త్రోబాల్ పోటీలు

రాజానగరం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆదికవి నన్నయ విద్యాలయం ప్రాంగణంలో శనివారం నుంచి రెండు రోజుల పాటు 16వ ఈషా గ్రామోత్సవం- భారతదేశ క్రీడా స్ఫూర్తి సమర్పించు రూరల్ ప్రీమియం లీగ్-2024 సౌతిండియా లెవెల్ వాలీబాల్ త్రోబాల్ పోటీలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఆహ్వానపత్రాన్ని వీసీ ఆచార్య వై.శ్రీనివాసరావుకు శుక్రవారం ఈషా వాలీబాల్ వలంటీర్లు అందించి ఆహ్వానించారు. ఈ నెల 23, 24 తేదీల్లో యూనివర్శిటీ ప్రాంగణంలో జరిగే వాలీబాల్, త్రోబాల్ పోటీలకు జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి క్రీడాకారులు హాజరవుతారన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన పురుషులకు, త్రోబాల్ పోటీల్లో మహిళలకు నగదు బహుమతులు అందజేస్తారన్నారు. ఫైనల్ పోటీలు కోయంబత్తూర్‌లోని ఈషా ఆశ్రమంలోని ఆదియోగి ఎదుట జరుగుతాయని ఫౌండేషన్ వలంటీర్లు తెలిపారు.

### టీడీపీ సభ్యత్వ నమోదు

ధవళేశ్వరం/కడియం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నియోజకవర్గ వ్యాప్తంగా వేగంగా కొనసాగుతుందని పార్టీ వైద్యవిభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్‌కిరణ్ అన్నారు. శుక్రవారం ధవళేశ్వరంలోని గొల్లపేట, కంచర్లలైన్‌లో పార్టీ అధ్యక్షుడు పండూరి అప్పారావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ తలారి మూర్తి పర్యవేక్షణలోను, కడియపులంకలో టీడీపీ రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జి బోడపాటి గోపి ఆధ్వర్యంలో జరుగుతున్న సభ్యత్వ నమోదును రామ్‌కిరణ్ పరిశీలించారు. కార్యక్రమాల్లో ఆళ్ల ఆనందరావు, నీలి కోటేశ్వరరావు, కొల్లా రామస్వామి, గండుబోయిన నాగరాజు, బ్రహ్మాజీ, వెలుగుబంటి నాని, ప్రత్తిపాటి రామారావుచౌదరి, బొర్సు వెంకటేశ్వరరావు, సత్తి వెంకటగిరి, బండి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

### రేపు టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపిక పోటీలు

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపికకు ఆదివారం గౌతమి టేబుల్ టెన్నిస్ అకాడమీలో పోటీలు నిర్వహిస్తామని అధ్యక్షుడు జేవీవీ అప్పారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 21, 21, 23 తేదీల్లో కాకినాడలో జరిగే అంతర్ జిల్లా అండ్ స్టేట్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తారన్నారు. పోటీల్లో పాల్గొనదలచినవారు తమ పేర్లను 93475 86233 నెంబర్‌కు కాల్ చేసి నమోదు చేసుకోవాలని అప్పారెడ్డి చెప్పారు.

### ట్రాన్స్‌కో షిఫ్ట్ ఆపరేటర్ల ప్రతినిధిగా జ్యోతికుమార్



అనపర్తి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఏపీఈపీడీసీఎల్ షిఫ్ట్ ఆపరేటర్ల ప్రతినిధిగా, 11 జిల్లాల డిస్కమ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా అనపర్తికి చెందిన షిఫ్ట్ ఆపరేటర్ కె.జ్యోతికుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు డిస్కం అధ్యక్షుడు టీఎం నాయుడు నుంచి ఉత్తర్వులు అందినట్టు జ్యోతికుమార్ తెలిపారు. విద్యుత్ శాఖలో షిఫ్ట్ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా జ్యోతికుమార్‌ను పలువురు విద్యుత్ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

### వలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి: డీవైఎఫ్ఐ

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల ముందు వలంటీర్లకు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వి.రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు టి.రాజేష్ కోరారు.ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శాసన మండలిలో మంత్రి వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ వలంటీర్లు లేరు అని సమాధానం చెప్పడం సరికాదన్నారు. వెంటనే వలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలన్నారు.

# జగన్, అదానీలను అరెస్టు చేయాలి: టీకే

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): సౌరవిద్యుత్ రంగంలో అక్రమాలకు పాల్పడినట్టు అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ విచారణలో నిర్ధారణయిన తరుణంలో పారిశ్రామికవేత్త ఆదానితో పాటు మాజీ సీఎం జగన్‌ను వెంటనే అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ అవినీతి అమెరికా వరకు వ్యాపించిందన్నారు. ఆదాని సంస్థలకు రాష్ట్రంలో విద్యుత్, సౌరవిద్యుత్, పంపెడ్ స్టోరేజ్, కాంట్రాక్టులతో పాటు కృష్ణపట్నం, గంగవరం పోర్టులు, స్మార్ట్ మీటర్లు, జెన్‌కో, విశాఖ డేటా సెంటర్ తదితర కీలకమైన వాటిని వేల కోట్లు ప్రాజెక్టులు అప్పగించిన జగన్‌కు కోట్లాది రూపాయాలు ముడుపులు అందాయని ఆరోపించారు. సౌర విద్యుత్ ప్రాజెక్టులోను జగన్‌కు రూ.1750 కోట్లు ఇచ్చినట్టు ఎఫ్‌బీఐ తేల్చిందన్నారు. 32 ఈడీ, సీబీఐ కేసులు పెండింగ్ ఉండి బెయిల్‌పై ఉన్న జగన్‌ను వెంటనే బెయిల్ రద్దు చేయాలన్నారు. అలాగే ఆదానిపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్లా షరీఫ్, చింతాడ వెంకటేశ్వరరావు, పట్నాల శ్రీనివాస్, జాలా నటరాజ్, మొహిద్దీన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విశ్వేశ్వరరెడ్డి

# ప్రజాప్రతినిధులకు కేబినెట్ హోదా ఇవ్వాలి

**బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సానబోయిన**



రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): గోదావరికి 2027లో జరిగే పుష్కరాలు సమర్థవంతంగా జరగాలంటే స్థానిక ప్రజాప్రతినిధులకు కేబినెట్ హోదా కల్పించి కీలక బాధ్యతలు అప్పగించాలని బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సానబోయిన రామారావు అన్నారు. రాజమహేంద్రవరంలో సంఘ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు, అధికారులకు కీలక బాధ్యతలు అప్పగించడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులకు కేబినెట్ హోదా కల్పిస్తే పుష్కరాలను చక్కదిద్దగలరన్నారు. సమావేశంలో సంఘం వైస్ చైర్మన్ ఎల్‌వీ ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు డి.జార్జి ఆంటోని, బత్తిన ప్రసాద్, ఉప్పిడి గంగాధర్, గుత్తుల సుబ్రహ్మణ్యం, గొర్సా తాతబ్బాయి యాదవ్ పాల్గొన్నారు.

### రేషన్ బియ్యం బలవర్ధక ఆహారం

**ఏజీపీవో రంగప్రసాద్**

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యం బలవర్ధకమైన ఆహారం అని, కెర్నల్ వంటి పోషకాలు అందులో ఉంటాయని రాజమహేంద్రవరం డివిజన్ అసిస్టెంట్ గ్రైన్ పర్యేజింగ్ ఆఫీసర్ (ఏజీపీవో) రంగప్రసాద్ అన్నారు. రాజమహేంద్రవరం అన్నపూర్ణమ్మపేటలో రేషన్‌బియ్యం లబ్ధిదారులకు బియ్యం వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను శుక్రవారం వివరించారు. రేషన్ బియ్యంతో అన్నంతో పాటు పిండివంటలు చేసుకుని తినడం వల్ల అందులోని పోషకాలు సమృద్ధిగా అందుతాయన్నారు. దళారులు ఎవరైనా రేషన్ బియ్యం కొనేందుకు ప్రయత్నిస్తే వారి సమాచారాన్ని పౌరసరఫరాల అధికారులకు తెలియజేయాలని కోరారు. సివిల్ సప్లై అధికారిణి ఎం.నాగలక్ష్మి,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### 7న లాంగ్వేజ్ అండ్ లిటరేచర్‌పై సెమినార్

**ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర**

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో డిసెంబరు 7న 'ది సినర్జీ ఆఫ్ లాంగ్వేజ్ అండ్ లిటరేచర్ అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర పేర్కొన్నారు. కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో బ్లెండెడ్ విధానంలో (ఆన్‌లైన్ అండ్ ఆఫ్‌లైన్) విధానంలో ఈ సెమినార్ జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారంతా తమ పరిశోధనా పత్రాల ప్రచురణకు ఈనెల 25వ తేదీలోగా తమ కళాశాల ఈమెయిల్ ఐడీకి పంపించాలని కోరారు. మరిన్ని వివరాలకు 73825 23736 నెంబరులో నిర్వాహకులను సంప్రదించాలన్నారు.

### ఇంటింటికీ వైద్య సహాయం

చాగల్లు, నవరంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని తగిన వైద్యసహాయం అందించేం దుకు 104 వైద్య సేవా కార్యక్రమంలో బా గంగా కృషి చేస్తున్నట్టు మండల వైద్యాధికారి మనోజ్ కుమార్ తెలిపారు. స్థానిక సచివాలయం-2 పరిధిలో నిర్వహించిన వైద్యసేవా కార్యక్రమంలో రోగులను గుర్తించి వైద్యసేవలు అందించారు. 104, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### దూబచర్లలో వనసమారాధన

నల్లజర్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): దూబచర్లలో అభయాంజనేయస్వామి ఆలయం వద్ద ద్వారకా తిరుమల కాలినడక వెళ్లే భక్తులకు, పరిసర గ్రామాల ప్రజలకు కార్తీక వన సమారాధన నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కాసాని బాల గంగాధర్ (బాటయ్య)ఆధ్వర్యంలో ఉదయం నుంచి ఉసిరి చెట్టు వద్ద పురోహితులు సూర్యనారాయణ మూర్తి ప్రత్యేక పూజలు చేశారు.

### నేడు శ్రీసత్యసాయి బాబా జయంతి ఉత్సవాలు

రంగంపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నేడు సత్యసాయి 99వ జయంతిని పురస్కరించుకుని సుభద్రంపేట, రంగంపేట, కోటపాడు, ఈలకొలను గ్రామాల్లో పలు సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు సబ్‌జోన్ కన్వీనర్ మర్రెడ్డి వీర్రాజు తెలిపారు. శ్రీసత్యసాయి 99వ జయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కోటపాడు గ్రామంలో శ్రీసత్యసాయి సేవా సమితి కన్వీనర్ కందర్ప వెంకట అమర్నాథ్ ఆధ్వర్యంలో బాబా చిత్రపటానికి, పాదుకులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నామస్మరణ చేస్తూ గ్రామంలో బాబా చిత్రపటంతో రథోత్సవాన్ని జరిపారు. కార్యక్రమంలో శ్రీసత్యసాయి సేవా సమితి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### సీతానగరంలో ఫ్రైడే- డ్రైడే

సీతానగరం, నవంబర్ 15(ఆంధ్రజ్యోతి): సీతానగరం మండలంలోని హరిజన పేటలో ఫ్రైడే..డ్రైడే కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఆశా పాల్గొని గ్రామాల్లో నీటి నిల్వలను పరిశీలించారు. కుండీలలో ఉన్న నీటిని చూసి స్థానికులకు చూపించి వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఎంత చెప్పినా ప్రయోజనం లేదని ప్రజలలో మార్పు రావాలని, వారి ఆరోగ్యపట్ల వారికి శ్రద్ధ ఉండాలని అన్నారు. వైద్య సిబ్బందికి సహకరించి రోగాలు రాకుండా నివారించుకోవాలని కోరారు. ఆరోగ్య సిబ్బంది చెప్పిన విధంగా నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.రాజు, ఎంపీహెచ్ఈఓ వై. సుబ్బారాయుడు, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు



ప్రియదర్శిని పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం వడ్డిస్తున్న గన్నికృష్ణ

# బధిర విద్యార్థులకు గన్ని కృష్ణ సాయం

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ పుట్టినరోజు సందర్భంగా రాజమహేంద్రవరంలో ఆయన అభిమానులు, పార్టీ నాయకులు పలు సేవలు చేపట్టారు. శుక్రవారం ఉదయం ఆయన నివాసంలో సర్వమత ప్రార్థనలు చేశారు. గన్ని కృష్ణ కుమార్తె స్మిత కుటుంబ సభ్యులు ప్రియదర్శినిలో బధిర విద్యార్థులకు కాశి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో అల్పాహారం అందించారు. పాఠశాలకు వాటర్ ట్యాంక్‌ను ఉప్పులూరి జానకీరామయ్య సౌజన్యంతో అందజేశారు. పలు ఆలయాల్లో పూజలు, వివిధ ప్రాంతాల్లో అన్నదానం చేశారు. ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ముళ్ల మాధవ్, భార్గవ్, గద్దే సుధాకర్, శివ, వరప్రసాద్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కేన్సర్‌పై అవగాహన అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకరరావు

రాజానగరం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) :కేన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పీఎంపీ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ఉపాధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు పేర్కొన్నారు. పీఎంపీ అసోసియేషన్ రాజానగరం, రంగంపేట మండలాల ఆధ్వర్యంలో రాజానగరం అన్నదాన సత్రంలో శుక్రవారం జరిపారు. ఆయన మాట్లాడుతూ కేన్సర్‌పై ప్రజ లకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర స్థాయిలో అవగాహ న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో డెల్టా ఆసుపత్రి కేన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సుమంత్, డాక్టర్ శ్రావణ్ మాట్లాడుతూ తొలి దశలో దీన్ని గుర్తిస్తే చికిత్స సులభతరం అవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాస రావు, జిల్లా కార్యదర్శి పి.దేవా నందం, కోశా ధికారి చిన్ని, మండల కార్యదర్శి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక




యూటీఎఫ్ సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

సీతానగరం, నవంబర్ 22(ఆంధ్రజ్యోతి): యూటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం కాటవరం సంజీవపురం పాఠశాలలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎస్.రవి, ఎన్నికల అధికారిగా కె.నాగభూషణం, శ్రీమిలు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షులుగా సబ్బితిరాజు, ప్రధాన కార్యదర్శిగా ఆర్. పాపారావు, గౌరవ అధ్యక్షుడిగా ఎం. పోశియ్య సహాధ్యక్షులుగా కె.నాగేశ్వరరావు, ఎస్.విజయ లక్ష్మి, కోశాధికారిగా పి.సూరిబాబు ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా ఎమ్.వి. రఘు, పి.సత్తిబాబు, కెఎస్ఎమ్ కుమారి, వి.వెంకటేశ్వరరావు, ఎమ్ఎ రాజు, ఆర్.రాంజీ ప్రసాద్ ఎన్నికయ్యారు. ఎన్నికైన వారు రాబోవు ఏడాది కాలంపాటు ఉపాధ్యా య సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు త్రిమూర్తులు, భాస్కరరావు, దేవవాణి తదితరులు పాల్గొన్నారు.




సాంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థులు

### సంప్రదాయ కళలకు భారత్ పుట్టినిల్లు

**గైట్‌లో జానపద నృత్య పోటీలు**

రాజానగరం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): సంప్రదాయ జానపద కళలకు భారతదేశం పుట్టినిల్లు వంటిదని గైట్ వైస్ ప్రిన్సిపాల్ ఎస్.రామచంద్రన్ పేర్కొన్నారు. గైట్ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకుని గైట్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం సాంస్కృతిక నృత్య పోటీలు జరిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కళలు, సంప్రదాయాలు మనదేశ వెన్నెముక అన్నారు. కార్యక్రమంలో సుమారు 14 బృందాల్లో జానపదం 3, పాశ్చాత్య నృత్యాలు 11 ప్రదర్శించారు. కె.ప్రనూష, వి.అలేఖ్య న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వి.అనిల్ కుమార్, ఎస్‌విఎస్ కోటేశ్వరరావు, కె.ప్రీతి, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### శివాలయంలో లక్షపత్రిపూజ

సీతానగరం, నవంబర్ 22(ఆంధ్రజ్యోతి): సీతానగరంలోని ఉమారామలింగేశ్వరస్వామికి కార్తీకమాసం సందర్భంగా శుక్రవారం లక్ష పత్రి పూజ, అమ్మవారికి కుంకుమార్చనలను అర్చకుడు కొడమంచి రాంబాబు ఆధ్వర్యంలో చేశారు. ముందుగా గణపతి పూజతో ప్రారంభించి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చన, సూర్య నమస్కారాలు, పార్వతి అమ్మవారికి లక్ష కుంకుమార్చన, జ్యోతిర్లింగార్చన, నీరాజన మంత్ర పుష్పములు జరిపారు. కార్యక్రమంలో 25 మంది రుత్వికులు పాల్గొన్నారు. అనంతరం అన్న సమారాధన చేశారు.



ఉమారామలింగేశ్వరస్వామికి లక్షపత్రి పూజ చేస్తున్న దృశ్యం

# భూముల రీ సర్వేకు 1172 ఫిర్యాదులు

**తహశీల్దార్ సుస్వాగతం**

కోరుకొండ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): భూ సమస్యల పరిష్కారానికి చేపట్టిన రెవెన్యూ సదస్సుల్లో 16 గ్రామాల నుంచి 1172 ఫిర్యాదులు అందాయని తహశీల్దార్ సుస్వాగతం పేర్కొన్నారు. ఇరవై రోజులుగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులు ముగింపు సందర్భంగా జగన్నాథపురం రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ మాట్లాడారు. జగన్నాథపురం గ్రామానికి సంబంధించి 24 ఫిర్యాదులు అందాయన్నారు. ఇప్పటి వరకు 16 రెవెన్యూ గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి సదస్సులు జరిపారు. భూముల రీ సర్వే నుంచి 878 సమస్యలు అందాయన్నారు. ఫిర్యాదుదారులకు రసీదులు అందించామన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ అంబటి రజని, ఇన్‌చార్జ్ సర్వేయర్ సుల్తాన్ ఖాన్, వీఆర్వో నాగలక్ష్మి, సర్వేయర్ కప్పల అఖిల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీ




ఓటరు నమోదుపై ర్యాలీ చేస్తున్న మండల మహిళా సమాఖ్య సభ్యులు

కోరుకొండ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): కొత్త ఓటర్ల నమోదుపై శుక్రవారం వెలుగు ఏపీఎం ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య ర్యాలీ నిర్వహించారు. వెలుగు ఏపీఎం సూరమ్మ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఓటరుగా నమోదు చేసుకోకపోతే 18 ఏళ్లు నిండిన వారంతా ఇప్పుడైనా నమోదు చేసుకోవాలన్నారు. కోరుకొండ మండల పరిషత్ వెలుగు కార్యాలయం నుంచి మండల మహిళా సమాఖ్య సభ్యులు ర్యాలీ జరిపారు. ఈ ర్యాలీలో మండల మహిళా సమాఖ్య సభ్యులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కోరుకొండ మండల సమాఖ్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, యానిమేటర్లు, సీసీలు, గ్రామాఖ్య సంఘాల సభ్యులు, గ్రామైఖ్య సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన

సీతానగరం, నవంబర్ 22(ఆంధ్రజ్యోతి): మహిళలు, పిల్లల భద్రతపై కోరుకొండ సర్కిల్ ఇనస్పెక్టర్ సత్యకిషోర్ శుక్రవారం సీతానగరం ప్రభుత్వోన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు చెప్పాలన్నారు. పిల్లల భద్రత, రోడ్ సేఫ్టీ, సైబర్ నేరాలు, గుడ్ అండ్ బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీతానగరం సబ్ ఇన్‌స్పెక్టర్ రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు

రంగంపేట, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): జన్మను, జీవితాన్నిచ్చిన తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలని పీఠాధిపతి చొల్లంగి అర్జునరావు అన్నారు. రంగంపేట శ్రీ మణికంఠ క్షేత్రంలో గురువారం రాత్రి అయ్యప్ప దీక్షధారుల తల్లిదండ్రుల పూజ చేపట్టారు. 41 రోజుల దీక్ష చేసి అయ్యప్పలు శబరిమల యాత్ర చేసే ముందు తల్లిదండ్రులకు పూజలు చేసి, ఆశీస్సులు తీసుకోవడం శుభపరిణామమ న్నారు. ఆలయ అర్చకుడు దేవరబొట్ల శిరిడిసాయిశర్మ శాస్త్రోక్తంగా అయ్యప్ప భక్తులతో పూజలు చేయించారు. తల్లిదండ్రుల పాదాలకు పూజచేసి, నూతన వస్త్రాలు అందించి ఆశీస్సులు అందుకున్నారు.







చలి మంటలు మొదలు..



నాణ్యత ఇంతేనా సార్..

కొవ్వూరు వైపు కొన్ని గంటల్లోనే ముక్కలైన గడ్డరు

## హడావుడి చేసినంత సేపు లేదు!

- రోడ్ కం రైలు బ్రిడ్జిపై విరిగిన గడ్డర్
- వేసిన కొన్ని గంటల్లోనే ఘటన
- ఐషర్ వ్యాన్ ఢీకొడితేనే ఇలా
- భారీ వాహనాలు ఏం ఆపుతాయ్
- పునాది పటిష్ఠంగా లేదని నిర్ధారణ
- సర్కారు పనులంటే ఇంతే మరి

కొవ్వూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : సర్కారు పనులు ఎంత నాణ్యతగా చేస్తారో చెప్పడానికి ఇదొక చిన్న ఉదాహరణ.ఎంతో కాలంగా కొవ్వూరు రోడ్డు కం రైలు బ్రిడ్జిపై గడ్డర్లు ఏర్పాటు చేస్తామని అధికారులు హడావుడి చేశారు.ఈ నెల 21వ తేదీన రైల్వేశాఖ ఆధ్వర్యంలో గడ్డర్లు ఏర్పాటు చేశారు.ఇక భారీ వాహనాలు రావడానికి వీలుండదని అంతా చెప్పుకొచ్చారు.అయితే కొన్ని గంటల్లోనే ఆ గడ్డర్లు రెండు ముక్కలయ్యాయి. నాణ్యత తీసికట్టుగా మారింది. కొవ్వూరు, రాజమహేంద్రవరంలను కలుపుతూ అఖండ గోదావరిపై నిర్మించిన రోడ్డు కం రైలు బ్రిడ్జి భద్రత దృష్ట్యా రైల్వే శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గడ్డరు 24 గంటలు నిలవలేదు.రోడ్డు కం రైలు బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో చాలాకాలంగా వంతెనపై భారీ వాహనాలు నిషేధించారు.భారీ వాహనాలు రాకపోకలు సాగించకుండా గతంలో ఆర్అండ్‌బీ అధికారుల ఆధ్వర్యంలో చాలా సార్లు ఐరన్ రాడ్లతో గడ్డర్లు ఏర్పాటు చేశారు. అంత నాణ్యతగా లేకపోవడంతో వేసిన కొన్ని రోజులకు వాహనాలు ఢీకొని విరిగిపడి పోవడం తదితర కారణాలతో ఇటీవల గడ్డరు ఏర్పాటు చేయడం మానుకున్నారు.ఇదే అదనుగా వంతెనపై భారీ వాహనాలు యథేచ్ఛగా తిరుగుతుండడంతో స్పందించిన అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రైల్వే అధికారులు రంగంలో దిగారు.గత నెల రోజులుగా భారీ ఐరన్ రాడ్లు తీసుకువచ్చి రోడ్డు కం రైలు బ్రిడ్జి కొవ్వూరు వైపు భారీ వాహనాలు రాకుండా గడ్డర్లు ఏర్పాటు చేశారు. ఈ నెల 21వ తేదీన పూర్తి స్థాయిలో గడ్డరు నిలబెట్టి, రంగులు వేశారు. ఇక భారీ వాహనాలు తిరగడానికి వీలుండదని అంతా అనుకున్నారు. (గడ్డర్లు నిటబెట్టిన అదేరోజు రాత్రి) కొన్ని గంటలకే ఐషర్ వ్యాన్ ఢీకొనడంతో గడ్డరు విడిపోయి విరిగి ముక్కలైంది.ఈ నెల 21వ తేదీ రాత్రి కొవ్వూరు నుంచి రాజమహేంద్రవరం వైపు వెళుతున్న ఐషర్ వ్యాన్ గడ్డరును ఢీకొట్టింది. దీంతో కొవ్వూరులో ఎడమవైపు గడ్డరు బేస్‌మెంటు పటిష్ఠంగా లేక పైకిలేచి విరిగిపోయింది. పోలీసులు ముందస్తు జాగ్రత్తగా విరిగిన గడ్డరును తొలగించి రోడ్డు మార్జిన్‌లో పెట్టారు. సమాచారం తెలుసుకున్న రాజమహేంద్రవరం (ఆర్‌పీఎఫ్) రైల్వే ఇన్‌స్పెక్టర్ సైదయ్య, ఎస్ఐ ఎల్.విశ్వనాథ్ సంఘటనా స్థలానికి చేరుకుని గడ్డరును పరిశీలించారు. ఆర్ అండ్ బీ అధికారులతో చర్చించి గడ్డర్‌ను మరింత పటిష్ఠంగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.గడ్డరుఏర్పాటుతో పాటు రోడ్డు కం రైలు బ్రిడ్జి టోల్‌గేట్ సెంటర్‌లో సీసీ కెమెరాలు,పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి వంతెనపై భారీ వాహనాలు రాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతులను ఇబ్బంది పెట్టవద్దు

### ఆర్‌బీకే పరిశీలనలో సివిల్ సప్లయిస్ ఎండీ మలజీర్ జిలాని సామూర్



అనంతపల్లిలో రైతుతో మాట్లాడుతున్న సివిల్ సప్లయిస్ ఎండీ మలజీర్ జిలాని సామూర్

నల్లజర్ల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం సేకరణ విషయంలో ఎటువంటి ఇబ్బందులేకుండా రైతులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని సివిల్ సప్లయిస్ ఎండీ మలజీర్ జిలాని సామూర్‌అన్నారు.అనంతపల్లిలో శుక్రవారం రైతు భరోసా కేంద్రంతో పాటు రైస్ మిల్లును తనిఖీ చేశారు. ఇబ్బందులకు ఆయన నేరుగా రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా కేంద్రం సిబ్బంది , రైస్ మిల్లర్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. రైతులకు సకాలంలో సంచులు అందించి రైతు లు కోరుకున్న మిల్లుకు తరలించే విధంగా ఆర్‌బీకే సిబ్బంది పని చేయాలన్నారు. రైతులకు గన్ని బ్యాగ్స్ అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు.ధాన్యం కొనుగోలు చేసిన 24 గం టల్లోనే రైతులకు తమ ఖాతాలో సొమ్ములు జమ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జెసీ చిన్న రాముడు, డీఎస్‌వో ప్రసాద్, జిల్లా సివిల్ సప్లయిస్ డీఎం రాధిక, ఏఎస్‌వో నాగాంజనేయులు, సివిల్ సప్లయిస్ డీటీ సత్యనారాయణ రాజు పాల్గొన్నారు



తెలవారదేమీ స్వామీ : అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట-ఆలమూరు రోడ్డులో శుక్రవారం ఉదయం 8 గంటలకు మంచుదుప్పటి..

# గజ..గజ

## పడిపోతున్న ఉష్ణోగ్రతలు

గాలి పీల్చినా.. ప్రమాదకరమే..

| ప్రాంతం | ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ |
|---|---|
| రాజమహేంద్రవరం (పేపర్‌మిల్లు) | 115 |
| రాజమహేంద్రవరం (ఏవీరోడ్డు) | 107 |
| రాజమహేంద్రవరం (లాలాచెరువు) | 87 |
| కాకినాడ (రమణయ్యపేట) | 101 |
| కాకినాడ (లైట్‌హౌస్) | 102 |
| కాకినాడ (సాలిపేట) | 108 |



- ఉమ్మడి జిల్లాలో చలి తీవ్రత
- వణికిస్తున్న వాతావరణం
- కనిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు
- 14 డిగ్రీలకు పడిపోయిన వైనం
- సాయంత్రం మొదలు.. రాత్రి తీవ్రం
- మంచుతో అర్ధరాత్రి ఇబ్బందులు
- వ్యాధులతో జనం సతమతం
- జాగ్రత్తలు పాటించాల్సిందే

14..15..16.. 19..20.. మన దగ్గరా ఈ ఉష్ణోగ్రతలు.. అవును చూస్తే ఆశ్చర్యంగా ఉంది కదూ.. ఈ ఏడాది చలి తీవ్రత అంతలా పెరిగింది మరి. చిన్న పెద్ద తేడా లేదు అంతా చలికి గజగజ వణికిపోతున్నారు. మళ్లీ ఆ పాత రోజులు గుర్తు చేసుకుంటున్నారు.. చాలా ప్రాంతాల్లో చలిమంట వేసుకుని కాగుతున్నారు.. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. వాతావరణ మార్పుల కారణంగా సూర్యోదయం ఆలస్యం కావడంతో రోజు ప్రారంభం ఆలస్యమవు తోంది. సాయంత్రం సూర్యాస్తమయం త్వరగా అయి పోతుండడంతో 5 గంటలకే చీకటి పడిపోతోంది. సాయంత్రం నుంచే చలి ఆరంభం కావడంతో జనం బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. అర్ధరాత్రి నుంచే ఎక్కడికక్కడ మంచు అలుముకుంటోంది. ఉదయం సూర్యోదయమైనా మంచు దుప్పటి కప్పేసి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. చలి తీవ్రత, వాతావరణంలో మార్పులతో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయి. దీంతో జనం ఇదేం ఛీ..జన్ అంటూ నిట్టూర్చుతున్నారు.




(పిఠాపురం - ఆంధ్రజ్యోతి)

శీతాకాలం ప్రారంభమైన తొలి నెలలోనే చలి పులి పంజా విసురుతోంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, అల్లూరి జిల్లాల్లో ఎన్నడూ లేని విధంగా ఉష్ణోగ్రతలు పడిపోయాయి. చలిగాలుల తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు చలికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రాత్రి 11 గంటల వరకూ రద్దీగా ఉండే రహదారులు 8 గంటలకే నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉదయం ఎండ వచ్చే వరకూ ప్రజలు రోడ్ల పైకి రావడం లేదు. చలితో పాటు పొగమంచు ప్రభావం అధికంగా ఉంది. వాతావరణ మార్పులతో జ్వరాలు, దగ్గు, జలుబు తదితర రోగాలతో బాధపడుతున్న వారి సంఖ్య అధికమవుతోంది.

### కనిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు

శీతాకాలంలో సాధారణంగా డిసెంబరునెలలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. అప్పుడే చలితీవ్రత గణనీయంగా పెరుగుతుంది. జనవరి నెలలోనూ అధికంగా ఉంటుంది. ఈసారి అందుకు భిన్నంగా నవంబరు మూడో వారం నుంచి చలితీవ్రత పెరిగింది. రెండు, మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రత 14-20 డిగ్రీలుగా నమోదవుతుండగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు మాత్రం 29-31 డిగ్రీలు దాటడం లేదు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతూరు, మోతుగూడెం తదితర ప్రాంతాల్లో 14 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రంపచోడవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి, అడ్డతీగల తదితర ప్రాంతాల్లోను 15, 16 డిగ్రీల కనిష్ఠ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవన్నీ ఏజెన్సీలో అటవీ ప్రాంతంలో ఉండడంతో సహజంగానే ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతాయి. కానీ తూర్పుగోదావరి జిల్లా గోకవరంలో 16 డిగ్రీలు, దివాన్‌చెరువులో 18 డిగ్రీలు, గోపాలపురంలో 17 డిగ్రీలు నమోదవుతుండడంతో ప్రజలు వణికిపోతున్నారు. కొవ్వూరులో 18 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదవుతుండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కాకినాడ జిల్లా తుని, అన్నవరంలలో 18 డిగ్రీలు, కోనసీమ జిల్లా రావులపాలెం, యానాంలో 19 డిగ్రీల కనిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం నగరాల్లోను ఉష్ణోగ్రతలు కనిష్ఠానికి పడిపోయాయి. ఉదయం 10 గంటల వరకూ చలి తీవ్రత కొనసాగుతుండగా సాయంత్రం 4 గంటలకు చలిగాలులు వీయడం ఆరంభమవుతోంది. దీంతో రోజువారీ ఉదయమే విధులకు హాజరయ్యే ఉద్యోగులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు తప్పడంలేదు. చలి తీవ్రతతోపాటు పొగమంచు ప్రభావం గణనీయంగా పెరిగింది. రాత్రి 7 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకూ పొగమంచు తగ్గడం లేదు. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురిస్తే ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే ప్రమాదం ఉంది. మంచు కారణంగా అర్ధరాత్రి హైవే మూసుకుపోతోంది.




### పెరిగిపోయిన ఏక్యూఐ

తీవ్రమైన చలి, మంచు కారణంగా ఉమ్మడి జిల్లాలోని ప్రధాన నగరాలైన కాకినాడ, రాజమహేంద్రవరంల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పెరిగిపోయింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) అంటే గాలిలో ఉండే నాణ్యత.. దీని రీడింగ్‌ను కాలుష్య నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు తీస్తుంటారు. ఇది 1-50 మధ్య ఉంటే గాలి నాణ్యత సురక్షితంగా ఉన్నట్టు లెక్క. ఇది 50-100 మధ్య ఉంటే సంతృప్తికరంగా మాత్రమే ఉన్నట్టు. కానీ 100-200 మధ్యలో ఉంటే మోడరేట్ (ఆందోళనకరస్థాయి)లో ఉన్నట్టు పరిగణిస్తారు.కాకినాడలోని సాలి పేటలో ఏక్యూఐ స్థాయి అత్యధికంగా 108 వరకు ఉంది. రాజమహేంద్ర వరం లోని పేపరుమిల్లు వద్ద 115 వరకు ఉంది. ఈ గణాంకాలు ఆయా నగరాల్లో ఆందోళనకరంగా ఉన్నాయి. నగరాల్లో కాలుష్యం ఎక్కువగా ఉండడమే వీటి పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.



### ఉన్ని దుస్తులకు డిమాండ్

కార్పొరేషన్(కాకినాడ), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో స్వెట్టర్లు, మంకీ క్యాప్‌ల అమ్మకాలు జోరందుకున్నాయి. ఒడిశా, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్,పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల నుంచే కాకుండా నేపాల్ నుంచి వచ్చిన వ్యాపారులు కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం తదితర నగరాల్లో రోడ్లపై దుకాణాలు ఏర్పాటు చేసుకుని విక్రయిస్తున్నారు. చిన్నపిల్లలకు స్వెటర్లు రూ.200 నుంచి రూ.300 మధ్య, పెద్దవారికి రూ.300 నుంచి రూ.400 లభ్యమవుతున్నాయి.రగ్గుల ధరలు రూ.350 నుంచి రూ.600 వరకు ఉన్నాయి. మంకీ క్యాప్‌లు రూ.50 నుంచి రూ.100 మధ్య దొరుకుతున్నాయి.

### ప్రమాదకరం.. డాక్టర్ సూర్యకుమారి, పల్మనాలజీ, జీజీహెచ్ కాకినాడ



చలికాలం ప్రమాదకారి.. అనారోగ్య రుగ్మతలకు గురయ్యే అవకాశం ఉంది. ఆస్తమా రోగులు.. శ్వాసకోస సంబంధిత సమస్యలు ఉన్నవారికి న్యూమోనియా ఎక్కువగా వస్తుంది. చలికాలంలో పొగమంచుతో సమస్య ఉంటుంది. ముందుగా జలుబు, దగ్గు, తర్వాత జ్వరం వంటి లక్షణాలుంటాయి. వాయు, జల కాలుష్యం ఉంటే సులువుగా ఈ వ్యాధులు సోకుతాయి. అప్రమత్తతోనే చలికాలంలో పలు రకాల అనారోగ్య రుగ్మతల నుంచి ఆరోగ్యం కాపాడుకోవచ్చు.

### పెరుగుతున్న జ్వరాలు

చలితీవ్రత, వాతావరణ మార్పుల కారణంగా వైరల్ జ్వరాలతోపాటు దగ్గు, రొంప, గొంతునొప్పి, వంటి నొప్పులు వంటి లక్షణాలతో ఆస్పత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. చలిలో తిరిగేవారు కళ్లమంటలతో ఒంటిపై దురద, ఎలర్జీ వంటి లక్షణాలతో బాధపడుతున్నారు. ముఖానికి రక్షణ లేకుండా బయట తిరిగే వారిలో ఇది అధికంగా కనిపిస్తోంది. కొందరికి కళ్ల వెంబడి నీరు కారుతుండడం, కళ్లు దురద తీవ్రంగా ఉండడం తదితర లక్షణాలు కనిపిస్తున్నాయి. చిన్నారుల్లో జ్వరం, రొంప, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. కొందరు చిన్నారులు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

### ఉష్ణోగ్రతలు ఇలా..

| ప్రాంతం | కనిష్ఠం | గరిష్ఠం |
|---|---|---|
| చింతూరు | 14 | 31 |
| మోతుగూడెం | 14 | 31 |
| రంపచోడవరం | 15 | 29 |
| మారేడుమిల్లి | 15 | 29 |
| రాజవొమ్మంగి | 16 | 31 |
| గోకవరం | 16 | 31 |
| అడ్డతీగల | 16 | 31 |
| గోపాలపురం | 17 | 31 |
| కొవ్వూరు | 18 | 29 |
| రాజమహేంద్రవరం | 18 | 28 |
| దివాన్‌చెరువు | 18 | 32 |
| అన్నవరం | 18 | 31 |
| తుని | 18 | 31 |
| కాకినాడ | 19 | 31 |
| జగ్గంపేట | 19 | 31 |
| మండపేట | 19 | 32 |
| యానాం | 19 | 31 |
| రావులపాలెం | 19 | 32 |
| సామర్లకోట | 19 | 31 |
| పిఠాపురం | 19 | 31 |
| రాజోలు | 20 | 31 |
| అమలాపురం | 20 | 31 |



## రేపు రుడా చైర్మన్‌గా బీవీఆర్ ప్రమాణ స్వీకారం

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు, ఐటి శాఖ మంత్రి నారా లోకేశ్‌లు నాకు అప్పగించిన రుడా చైర్మన్ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. రాజమహేంద్రవరం ప్రియాంక గార్డెన్స్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. రెండేళ్ల కిందట తమ నాయకుడు చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరానన్నారు. అప్పుడు రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జిగా తనను నియమించారని చెప్పారు. 1983 నుంచి రాజకీయాల్లో ఉన్న నా తండ్రి స్ఫూర్తితో రాజకీయాలకు వచ్చానన్నారు. ప్రజల అభిమానమే తన ఆస్తి అన్నారు. తనకు రుడా చైర్మన్ పదవి రావడానికి సహకరించిన ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలందరికి ధన్యవాదాలు తెలిపారు. రుడా చైర్మన్‌గా ఈ నెల 24న చెరుకూరి కల్యాణ మండపంలో ప్రమాణస్వీకారం చేస్తున్నానన్నారు.రుడాలోపాలు సరిచేసి పారదర్శక పాలన అందిస్తామన్నారు.



## రీచ్‌లలో ఆగని దోపిడీ

- తెరుచుకున్న తీపర్రు ర్యాంప్
- అదనంగా చెల్లిస్తేనే ఇసుక
- వేమగిరి ర్యాంపులోనూ ఇంతే

పెరవలి,నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఇసుక మామూళ్లు ఆగడంలేదు.. దొరికినకాడికి దోచేస్తున్నారు.అందినకాడికి లాగేస్తున్నారు. గోదావరికి నీరు రావడంతో గత వారం రోజులుగా మూసుకుపోయిన తీపర్రు ఇసుక ర్యాంప్ శుక్రవారం తెరుచుకుంది. ఈ మేరకు శుక్రవారం ట్రాక్టర్ల ద్వారా ఉచిత ఇసుక ఎగుమతి చేశారు. అదే విధంగా స్టాక్ పాయింట్‌లోకి ఇసుక తోలారు.లారీలకు మాత్రం ఎగుమతులు చేయలేదు. నీరు మరింత లాగితే మరిన్ని ట్రాక్టర్లకు, లారీలకు ఎగుమతులు చేస్తామని సంబంధిత కాంట్రాక్టర్ తెలిపారు. ట్రాక్టర్ల వద్ద ఎక్కువ సొమ్ము వసూలు చేస్తున్నట్టు పలువురు ట్రాక్టర్ డ్రైవర్లు ఆరోపించారు. ఒక్కొక్క ట్రాక్టర్ వద్ద రూ.500 వసూలు చేయాల్సి ఉండగా రూ.700లకు పైగా వసూలు చేస్తున్నట్టు తెలిపారు.

### అదనంగా సొమ్ములు వసూలు
### యాదల స్టాలిన్, సర్పంచ్

కడియం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉచిత ఇసుక వినియోగదారులను దళారులు మోసం చేస్తున్నారని జేగురుపాడు సర్పంచ్ యా దల సతీష్‌చంద్రస్టాలిన్ ఆరోపించారు.ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడారు. గ్రామానికి చెందిన ఓ వినియోగదారుడు వేమగిరి ర్యాంపునకు వెళ్లి 20 టన్నుల ఇసుకను ఖరీదు చేస్తే.. 20 టన్నులు లోడింగ్ చేశారని, టన్నుకు రూ.350 చొప్పున రూ.7 వేలు చెల్లించి ఇసుక తీసుకువచ్చాడన్నారు. కేవలం 10 టన్నులకు మాత్రమే బిల్లు ఇచ్చారన్నారు. దీంతో పాటు లారీ చార్జీలు అదనం అని తెలిపారు.ర్యాంపులో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు విరుద్ధంగా ఇక్కడ ఇసుక టన్నుకు రూ.350 చొప్పున వసూలు చేస్తున్నారన్నారు. ఎక్కడా ఇసుక దోపిడీ ఆగడంలేదని తెలిపారు. వినియోగదారులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

## అర్జీల పరిష్కారం..అధికారుల బాధ్యత

### పీజీఆర్ఎస్ జిల్లా నోడల్ అధికారి వీణాదేవి




సమావేశంలో మాట్లాడుతున్న వీణాదేవి

కొవ్వూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ప్రతి సోమవారం మండల కేంద్రాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీలను బాధ్యతగా పరిష్కరించాలని పీజీఆర్ఎస్ జిల్లా నోడల్ అధికారి పి. వీణాదేవి అన్నారు. కొవ్వూరు మండల పరిషత్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని 9 మండలాలకు చెందిన మండల స్థాయి అధికారులకు పీజీఆర్ఎస్‌పై ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. కొవ్వూరు డివిజన్ డీఎల్‌డీవో అల్లం శ్రీవారెడ్డి పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్‌పై అవగాహన కల్పించారు. సమస్యను బట్టి 3 రోజుల నుంచి 90 రోజుల వ్యవధిలో సమస్య పరిష్కరించాలన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన సమస్యలు పరిష్కారానికి సంబంధించి 100 శాతం ఆడిట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. వాటిలో నోడల్ అధికారి 10 శాతం, సంబంధిత శాఖల హెచ్‌వోడీలు 10 శాతం ఆడిట్ చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. సుశీల, మునిసిపల్ మేనేజర్ ఎం. సాయిబాబు, కొవ్వూరు డివిజన్ పరిధిలోని 9 మండలాలకు చెందిన వివిధ ప్రభుత్వశాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## యూపీఎస్సీ సాధించారు..






పట్టుదల ఉంటే కానిది లేదు.. సాధించాలనే లక్ష్యం ఉంటే సాధ్యం కానిది లేదని ఇద్దరు విద్యార్థులు నిరూపించారు.. శుక్రవారం విడుదలైన యూపీఎస్సీ ఫలితాల్లో 12, 65 ర్యాంకులను సాధించి తామేంటో నిరూపించుకున్నారు.. రాజమహేంద్రవరానికి చెందిన బోళ్ల ఉష్ణీష్ నందన్, బొమ్మూరుకు చెందిన ప్రగతి చిన్న వయసులోనే ఈ ఘనత సాధించారు.. తమ కలలను నిజం చేసుకున్నారు.. గతేడాది ఉష్ణీష్ నందన్ 71వ ర్యాంక్ సాధించి శిక్షణలో ఉన్నాడు.. మరింత మెరుగైన ర్యాంక్ సాధించి యూపీఎస్సీ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఎంపికయ్యాడు. ప్రగతి టెలికం కమ్యూనికేషన్ విభాగంలో ఎంపికైంది. -8లో



## సీఎంను కలిసిన నల్లమిల్లి

అనపర్తి,నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : అనపర్తి నియోజకవర్గంలో సమస్య లను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సీఎం నారా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు.అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో శుక్రవారం సీఎంను కలిసి సమస్యలు విన్నవించారు. నిధులు విడుదల చేయాలని కోరారు. నియోజకవర్గంలో పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. పలు సమస్యల పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారన్నారు.

### మునికూడలి ఉపసర్పంచ్ రాజీనామా



సీతానగరం,నవంబర్ 22 (ఆంధ్ర జ్యోతి) : మునికూడలి ఉపసర్పంచ్ ముప్పిడి సురేష్ తన ఉప సర్పంచ్ పదవి,వైసీపీ క్రియాశీలక సభ్యత్వా నికి శుక్రవారం రాజీనామా చేశారు.ఈ మేరకు సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ డీవోను కలిసి ఉప సర్పంచ్ పదవికి సంబంధించిన రాజీనామా లేఖ అందజేశా రు.వార్డు మెంబరుగా కొనసాగుతానన్నారు

# రోడ్డును విస్తరిస్తే ఉపాధి కోల్పోతాం

● దొండపూడి గ్రామస్థుల ఆవేదన ● ఎన్‌హెచ్ మార్కింగ్‌లను పరిశీలించిన ఆర్డీవో


హైవే మ్యాప్‌ను కంప్యూటర్‌లో పరిశీలిస్తున్న ఆర్డీవో సుస్మిత

గోపాలపురం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిని 22మీటర్లకు విస్తరిస్తే ఎంతో మంది ఉపాధి కోల్పోతామని దొండపూడి గ్రామస్థులు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. దొండపూడిలో జీలుగుమిల్లి నుంచి కొవ్వూరు వరకు నిర్మించ తలపెట్టిన ఎన్‌హెచ్ 365బీబీ నిర్మాణానికి దొండపూడి ప్రధాన సెంటర్‌లో 18 మీటర్లు, 22 మీటర్ల మార్కింగ్‌లను ఆర్డీవో రాణిసుస్మిత శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వర్తక వ్యాపార సంఘాలు, వ్యాపారస్థులతో పాటు గ్రామస్థులతో మాట్లాడారు. దీనిపై గ్రామస్థులు చెప్పిన విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి హైవే అథారిటీ కమిటీని దొండపూడి గ్రామస్థులతో ముఖాముఖి మాట్లాడిస్తానన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలంతా సంయమనం పాటించి అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ 18 మీటర్లు నిర్మిస్తే తమ ఉపాధికి జీవనభృతి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కొవ్వూరు, గోపాలపురం డీటీలు రవివిక్రమ్, అజయ్‌బాబు, సర్వేయర్ వంశీ, వీఆర్వో ఊహ పాల్గొన్నారు.

# వేతన బకాయిలు తక్షణం చెల్లించాలి

దేవరపల్లిలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, స్కూల్ స్వీపర్ల ఆందోళన


ఎంఈవోకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

దేవరపల్లి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్న భోజన పథక కార్మికులకు, స్కూల్ స్వీపర్లకు రావల్సిన వేతన బకాయిలను తక్షణం చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎస్.భగత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథక కార్మికులు, స్కూల్ స్వీపర్లు ఆందోళన నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. 5 నెలలుగా జీతాలు చెల్లించడం లేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఇస్తున్న మెనూ చార్జీలు పెంచిన ధరలకు అనుగుణంగా పెంచాలన్నారు. భోజన పథకానికి గ్యాస్‌బండలు ఉచితంగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ స్వీపర్లు యూనియన్ నాయకులు వై.పుష్పకుమారి, గుడిమెట్ల విమలా, దుగ్గిన మాణిక్యం, ఎం.రాజకుమారి, షేక్ రంజాని తదితరులు పాల్గొన్నారు.

# ట్రూఅప్ ఛార్జీల పేరిట ప్రజలపై భారాలు

» దేవరపల్లిలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన.. ఏఈకి వినతి


ఏఈకి వినతిపత్రం అందజేస్తున్న కార్మిక సంఘం నాయకులు

దేవరపల్లి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఎటువంటి విద్యుత్ చార్జీలు పెంచబోమని ఎన్నికల సందర్భంగా కూటమి నాయకులు హామీ ఇచ్చారని, హామీకి విరుద్ధంగా ట్రూఅప్ చార్జీల పేరిట ప్రజలపై భారాలు వేస్తున్నారని సీపీఎం నాయకులు ఉండవల్లి కృష్ణారావు విమర్శించారు. దేవరపల్లిలో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విద్యుత్ శాఖ ఏఈ సీహెచ్. వెంకట్రావుకు ఉండవల్లి కృష్ణారావు తదితరులు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేసే ఆలోచన ఉపసంహరించుకోవాలని అన్నారు. స్మార్ట్‌మీటర్లు బిగింపు పేరుతో ఆదాని, అంబానీకి వేల కోట్లు దోచిపెడుతున్నారని దీని వల్ల రూ.20 వేల కోట్లు ప్రజలపై భారం పడుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొత్తగుండి రత్నాజీ, పిన్నమని సత్యనారాయణ, రామారావు, ఎస్.భగత్, తదితరులు పాల్గొన్నారు.


సత్సంగం కార్యక్రమంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఇతర నాయకులు

# స్వధర్మమమే సనాతన ధర్మం : నల్లమిల్లి

అనపర్తి, నవంబరు22 (ఆంధ్రజ్యోతి): స్వధర్మమమే సనాతన ధర్మమని, ఆధ్యాత్మికత అంటే జీవన విధానమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం రాత్రి స్థానిక శేషగిరిరావు పేటలోని సాయిరామ్ మందిర్‌లో ఓంశక్తి సత్సంగం ద్వితీయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. స్వధర్మాన్ని పాటిస్తూ హరిషడ్ వర్గాలను జయించడం ద్వారా భగవంతుడికి దగ్గర కావాలని సూచించారు. మాధవపట్నం త్రిశక్తి పీఠాధిపతి త్రినాథ్ ప్రసంగిస్తూ ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక తత్వాన్ని పెంపొందించుకుని రోజులో కొంత భాగాన్ని దైవ చింతన కోసం కేటాయించాలన్నారు. ఎమ్మెల్యేగా రామకృష్ణారెడ్డి విజయం కోసం స్వామికి మాజీ జడ్పీటీసీ కర్రి శేషా రత్నం మొక్కుకున్న 108 కొబ్బరికాయల మొక్కును నల్లమిల్లి చెల్లించుకున్నారు. కార్యక్రమంలో నల్లమిల్లి సూరారెడ్డి, సత్తి వెంకటరామారెడ్డి,చింతా ప్రకాశరెడ్డి పాల్గొన్నారు.

# యూపీఎస్సీలో బొమ్మూరు యువతికి 65వ ర్యాంకు


యూపీఎస్సీలో 65వ ర్యాంకు సాధించిన ప్రగతికి స్వీట్ తినిపిస్తున్న తల్లిదండ్రులు

రాజమహేంద్రవరం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం పరిధిలోని బొమ్మూరు బాలాజీపేటకు చెందిన 23 ఏళ్ల మోసుగంటి ప్రగతి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించిన ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్-2024లో విజేతగా నిలిచారు. ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికం ఇంజనీరింగ్ విభాగంలో ఆమె 65వ ర్యాంకు సాధించారు. త్వరలో ఉద్యోగంలో చేరనున్నారు. ప్రగతి తల్లిదండ్రులు మోసుగంటి వెంకటేశ్వరరావు, అనిత ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు. వారి ఇద్దరు పిల్లల్లో పెద్ద అమ్మాయి ప్రణతి ఎంబీబీఎస్ చదవగా, చిన్నమ్మాయి ప్రగతి బొమ్మూరులోని సెయింట్ ఆన్స్ స్కూల్‌లో 10వ తరగతి వరకూ చదివారు. తిరుమల కాలేజీలో ఇంటర్ చదివారు. పుదుచ్చేరిలో నిట్‌లో బీటెక్ పూర్తిచేశారు. కేవలం ఆన్‌లైన్ కోచింగ్ రెండో ప్రయత్నంలోనే ఆమె యూపీఎస్సీకి సెలక్టయ్యారు. మొదట ప్రయత్నంలో 1 మార్కు తేడాతో విఫలమైన ఆమె, సాధించే పట్టుదల పెంచుకుని, రెండో ప్రయత్నంలో సాధించారు. ప్రగతి విజయం సాధించడం పట్ల ఆమెతో పాటు కుటుంబ సభ్యులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వీరి సొంత వూరు అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని పి.గన్నవరం. సుమారు 20 ఏళ్ల క్రితం రాజమహేంద్రవరం వచ్చారు.

### టెలీకమ్యూనికేషన్ ఇష్టం : ప్రగతి

టెలీకమ్యూనికేషన్‌లో సేవలందిం సేవలందించాలని ఉందని యూపీఎస్సీ విజేత మోసుగంటి ప్రగతి అన్నారు. శుక్రవారం ఆమె ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. తాను రెండేళ్లపాటు కష్టబడినందుకు ఫలితం దక్కిందన్నారు. ప్రభుత్వం ఏ ఉద్యోగం ఇచ్చినా పనిచేయడానికి సిద్ధమేనన్నారు. టెలీకమ్యూనికేషన్‌తోపాటు డిఫెన్స్ ఇతర శాఖల్లో కూడా అవకాశం ఉందని చెప్పారు. తాను కష్టపడి చదవడం వెనుక అమ్మ అనిత ప్రోత్సాహం, కృషి ఎక్కువ ఉందన్నారు. తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు.

### రాజమండ్రి కుర్రోడికి 12వ ర్యాంక్

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): యూపీఎస్సీ విడుదల చేసిన ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్ (ఐఈఎస్) ఫలితాల్లో ఆలిండియా స్థాయిలో రాజమహేంద్రవరం యువకుడు బోళ్ల ఉష్టేష్ నందన్ 12వ ర్యాంక్‌ను సాధించాడు. గత ఏడాది ఫలితాల్లో 71వ ర్యాంక్ సాధించిన నందన్ ఈ ఏడాది 12 ర్యాంక్ సాధించి సత్తాచాటాడు. ప్రస్తుతం నందన్ పూనేలో మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్‌లో శిక్షణలో ఉన్నారు. ఈ సందర్భంగా తన ఆనందాన్ని ఆంధ్రజ్యోతితో పంచుకున్నారు. ఈ ఏడాది కష్టపడి మెరుగైన ఫలితం సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు.

# వ్యాక్సినేషన్ 100 శాతం పూర్తిచేయాలి

» వ్యాధి నిరోధక టీకాలపై శిక్షణలో డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వరరావు


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వెంకటేశ్వరరావు

కొవ్వూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): షెడ్యూల్ ప్రకారం పిల్లలకు 100శాతం వ్యాక్సినేషన్ పూర్తిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు క్రిస్టియన్‌పేట యూపీహెచ్‌సీలో శుక్రవారం డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, సూపర్‌వైజర్లకు సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. డబ్ల్యుహెచ్‌వో సర్వేలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.భవాని శిక్షణను అందజేశారు. 0 నుంచి ఐదేళ్లలోపు బాలబాలికలకు వ్యాక్సిన్లు వేసే విధానం, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఏడాదిలోపు పిల్లలకు 11 రకాల వ్యాక్సిన్లు వేస్తున్నామన్నారు. షెడ్యూల్ ప్రకారం వ్యాక్సిన్లు వేయాలని, పిల్లలకు వ్యాక్సిన్ ఇచ్చే వరకు కోల్డ్‌చైన్ సిస్టం జాగ్రత్తగా ఉండాలన్నారు. గర్భిణులకు, పిల్లలకు వ్యాక్సిన్ వేసిన తరువాత వారి వివరాలు యూడబ్ల్యుఐఎన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సంధ్య, డాక్టర్లు ఎస్.ధర్మరాజు, షమ్మీకుమార్, హరిశ్చంద్ర, మౌనిక, నిషాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# హక్కుల సాధనకు సమష్టి కృషి

రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్రాధ్యక్షుడు శాస్త్రి


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్రాధ్యక్షుడు శాస్త్రి

దేవరపల్లి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ ఉద్యోగులు సమష్టిగా తమ హక్కులు సాధించుకోవడానికి కృషి చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్రాధ్యక్షుడు పీఎస్ఎస్ఎన్‌పీ శాస్త్రి అన్నారు. దేవరపల్లిలో రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో శుక్రవారం ఏపీ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శాస్త్రి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో పీఆర్‌సీని అమలు చేయకుండా విశ్రాంత ఉద్యోగులను అన్ని విధాల మోసం చేసిందని విమర్శించారు. పింఛన్లు కూడా సరిగా అందేవి కావని, కూటమి ప్రభుత్వం వచ్చాక పింఛన్లు 1వ తేదీనే ప్రతీఒక్కరికి అందడం హర్షణీయమన్నారు. ప్రభుత్వం పీఆర్‌సీ కమిషనర్‌ను నియమించి వెంటనే ఐఆర్‌ఎస్ ప్రకటించాలని, 2018 జూలై నుంచి రావల్సిన డీఆర్ ఏరియర్లు, పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలన్నారు. ప్రభుత్వం అడిషనల్ క్వాంటం పాతపద్ధతిలో 70 ఏళ్లు నిండిన వారికి 10శాతం, 75 ఏళ్లు నిండిన వారికి 15శాతం చెల్లించాలన్నారు. ఈహెచ్ఎస్ కార్డుపై అన్ని రకాల వ్యాధులకు వైద్యం పొందేలా ఆరోగ్యబీమా సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలని, మెడికల్ క్లైం రూ.2లక్షల నుంచి 5లక్షలు పెంచాలని డిమాండ్ చేశారు. ఫ్యామిలీ పింఛన్లు డేటప్ ఆఫ్ బర్త్ నమోదు చేసుకోవాలని, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సభ్యత్వాలు నమోదు చేయించుకున్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.జేమ్స్, జిల్లా అధ్యక్షుడు పల్లా సత్యనారాయణమూర్తి, సత్యనారాయణ, బండి సూర్యప్రకాశరావు, పీఎస్.ప్రసాద్, సాయిబాబా, పీవీ రామారావు, ఈడ్పుగంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవాలి

» మహిళా సమాఖ్య దేవరపల్లి అధ్యక్షురాలు రమాదేవి
» ఓటు నమోదుపై అవగాహన ర్యాలీ


చాగల్లులో మానవహారం నిర్వహిస్తున్న మహిళలు

దేవరపల్లి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎస్‌కే రమాదేవి అన్నారు. దేవ రపల్లిలో డ్వాక్రా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ర్యాలీ, మానవహారం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటు నమోదు కోసం ప్రచారం నిర్వహించాలని, ఓటుహక్కు ప్రజల చేతిలో వజ్రాయుధమన్నారు. కార్యక్రమంలో డ్వాక్రా మహిళా సంఘాల క్లస్టర్ పీసీలు జ్యోతి, సృజన తదితరులు పాల్గొన్నారు.

**చాగల్లు:** ఓటు విలువ తెలుసుకో ఓటరుగా నమోదు చేసుకో అనే నినాదంతో మండల మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో చాగల్లులో అవగాహన ర్యాలీ జరిగింది. అనంతరం మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. అర్హత ఉండి ఇప్పటి వరకు ఓటరుగా నమోదు కాని వారు తప్పక నమోదు చేసుకోవాలని కోరారు. మహిళ సమాఖ్య నుంచి ర్యాలీ ప్రారంభించి సెంటర్ వరకు చేశారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసు, సమాఖ్య మండలాధ్యక్షురాలు డొక్కు సీతామాక్ష్మి, సీసీలు సాయిలక్ష్మి, పోశమ్మ పాల్గొన్నారు.

**తాళ్లపూడి:** తాళ్లపూడిలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలతో ఓటు నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు నమోదు ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ నినాదాలు చేశారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలని ఏపీఎం మంగాయమ్మ సూచించారు. కార్యక్రమంలో స్త్రీనిధి మేనేజర్ శ్రీనుబాబు, సచివాలయం సెక్రటరీ నాగాంజనేయులు, సీసీలు, వీఏలు తదితరులు పాల్గొన్నారు.


దేవరపల్లిలో ర్యాలీ చేస్తున్న మండల సమాఖ్య మహిళలు


తాళ్లపూడిలో ర్యాలీ నిర్వహిస్తున్న డ్వాక్రా మహిళలు

### నేడు, రేపు ప్రత్యేక ఓటు నమోదు

గోపాలపురం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 51పోలింగ్‌బూత్‌లలో శనివారం, ఆది వారం ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమం నిర్వ హిస్తున్నట్టు తహశీల్దార్ విద్యాపతి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రెండు రోజులు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అన్ని పోలింగ్‌బూత్‌లలో బీఎల్ వోలు అందుబాటులో ఉండి ఓటు నమోదు కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఫారమ్ 6,7,8 అందుబాటులో ఉంటాయన్నారు. కొత్త ఓటు నమోదుతో పాటు మార్పులు, చేర్పులు, సవర ణలు చేసుకునే వారు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.

### ఇంటింటికీ వైద్య సహాయం

చాగల్లు, నవరంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని తగిన వైద్యసహాయం అందించేందుకు 104 వైద్య సేవా కార్యక్రమంలో బాగంగా కృషి చేస్తున్నట్టు మండల వైద్యాధికారి మనోజ్‌కుమార్ తెలిపారు. స్థానిక సచివాలయం-2 పరిధిలో నిర్వహించిన వైద్య సేవా కార్యక్రమంలో రోగులను గుర్తించి వైద్యసేవలు అందించారు. 104, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### దూబచర్లలో వనసమారాధన



నల్లజర్ల, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): దూబచర్లలో అభయాంజనేయస్వామి ఆలయం వద్ద ద్వారకా తిరుమల కాలినడక వెళ్లే భక్తులకు, పరిసర గ్రామాల ప్రజలకు కార్తీక వన సమారాధన నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కాసాని బాల గంగాధర్ (బాటయ్య)ఆధ్వర్యంలో ఉదయం నుంచి ఉసిరి చెట్టు వద్ద పురోహితులు సూర్యనారాయణ మూర్తి ప్రత్యేక పూజలు చేశారు. పుల్లలపాడు, వసంత కాలనీకి చెందిన భక్తులు ద్వారకాతిరుమల కాలి నడకన వెళ్లే భక్తులకు ఆహారం, తాగునీరు అందించారు.

### పేకాడుతున్న ముగ్గురి అరెస్టు

చాగల్లు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రాహ్మణగూడెం శివారున పేకాడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ కె.నరేంద్ర శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా రూ.20,100 నగదు, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నామన్నారు. మండలంలో పేకాట, కోడి పందాలు వంటి నిర్వహించినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ హెచ్చరించారు.

# రాజానగరం అభివృద్ధికి సహకరించండి

» ఐటీ మంత్రి లోకేశ్‌కు ఎమ్మెల్యే బత్తుల వినతి


మంత్రి లోకేశ్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బత్తుల

రాజానగరం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాజానగరం నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఐటీ మంత్రి లోకేశ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈమేరకు శుక్రవారం అసెంబ్లీ లాబీలో హెచ్‌ఆర్డీ అండ్ ఐటీ శాఖా మంత్రి లోకేశ్‌తో ఎమ్మెల్యే బత్తుల భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజానగరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. వీటిలో ప్రధానంగా రాజాన గరం, కోరుకొండ మండలాల్లో రెండు డిగ్రీ కళాశాలలు, గాడాల, పుణ్యక్షేత్రం, తుంగపాడు ప్రాంతాల్లో ఇంటర్మీడియట్ కళాశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తిచేశారు. అలాగే మధురపూడి ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాల్లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు నెలకొల్పి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని, నియోజకవర్గంలో విద్య, ఉపాధి అంశాలకు సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరినట్టు చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి గతంలో సమర్పించిన 16 అర్జీలు, వినతులు గురించి లోకేశ్‌తో చర్చించారు. గాడాల, పుణ్యక్షేత్రం, తుంగపాడు ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న ప్లస్‌టు పాఠశాలలను ఇంటర్మీడియట్ కళాశాలలుగా మార్చాలని కోరామన్నారు. ఉభయ గోదావరి జిల్లాలకు తలమానికంగా ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని కోరినట్టు ఎమ్మెల్యే బత్తుల పేర్కొన్నారు. దీనిపై మంత్రి లోకేశ్ అర్జీలను పరిశీలించి ఆయా సమస్యలకు సంబంధించిన పనులు ఏస్థితిలో ఉన్నాయో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వరలో అర్జీలను పరిష్కరించి నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే బత్తుల తెలిపారు.

### విద్యుత్ రంగానికి మహర్దశ

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 22(ఆం ధ్రజ్యోతి): రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ రం గానికి మహర్దశ ప్రారంభమైందని ఎమ్మెల్యే ఆది రెడ్డి శ్రీనివాస్ శుక్రవారం ఓ ప్రకటనలో అన్నారు. ఎన్టీపీసీ సంస్థ తన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ రంగంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందన్నారు. ఇం ధన రంగంలో ఏపీని అగ్రగామి చేసేవిధంగా సీఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారన్నారు.



### నేటి నుంచి నన్నయలో ఈషా వాలీబాల్, త్రోబాల్ పోటీలు

రాజానగరం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆదికవి నన్నయ విద్యాలయం ప్రాంగణంలో శనివారం నుంచి రెండు రోజుల పాటు 16వ ఈషా గ్రామోత్సవం- భారతదేశ క్రీడా స్ఫూర్తి సమర్పించు రూరల్ ప్రీమియం లీగ్-2024 సౌతిండియా లెవెల్ వాలీబాల్ త్రోబాల్ పోటీలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఆహ్వానపత్రాన్ని వీసీ ఆచార్య వై.శ్రీనివాసరావుకు శుక్రవారం ఈషా వాలీబాల్ వలంటీర్లు అందించి ఆహ్వానించారు. ఈ నెల 23, 24 తేదీల్లో యూనివర్శిటీ ప్రాంగణంలో జరిగే వాలీబాల్, త్రోబాల్ పోటీలకు జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి క్రీడాకారులు హాజరవుతారన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన పురుషులకు, త్రోబాల్ పోటీల్లో మహిళలకు నగదు బహుమతులు అందజేస్తారన్నారు. ఫైనల్ పోటీలు కోయంబత్తూర్‌లోని ఈషా ఆశ్రమంలోని ఆదియోగి ఎదుట జరుగుతాయని ఫౌండేషన్ వలంటీర్లు తెలిపారు.

### టీడీపీ సభ్యత్వ నమోదు

ధవళేశ్వరం/కడియం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నియోజకవర్గ వ్యాప్తంగా వేగంగా కొనసాగుతుందని పార్టీ వైద్యవిభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్‌కిరణ్ అన్నారు. శుక్రవారం ధవళేశ్వరంలోని గొల్లపేట, కంచర్లలైన్‌లో పార్టీ అధ్యక్షుడు పండూరి అప్పారావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ తలారి మూర్తి పర్యవేక్షణలోను, కడియపులంకలో టీడీపీ రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జి బోడపాటి గోపి ఆధ్వర్యంలో జరుగుతున్న సభ్యత్వ నమోదును రామ్‌కిరణ్ పరిశీలించారు. కార్యక్రమాల్లో ఆళ్ల ఆనందరావు, నీలి కోటేశ్వరరావు, కొల్లా రామస్వామి, గండుబోయిన నాగరాజు, బ్రహ్మాజీ, వెలుగుబంటి నాని, ప్రత్తిపాటి రామారావుచౌదరి, బొర్సు వెంకటేశ్వరరావు, సత్తి వెంకటగిరి, బండి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులకు కేబినెట్ హోదా ఇవ్వాలి

బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సొనబోయిన


సమావేశంలో మాట్లాడుతున్న సొనబోయిన

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): గోదావరికి 2027లో జరిగే పుష్కరాలు సమర్థవంతంగా జరగాలంటే స్థానిక ప్రజాప్రతినిధులకు కేబినెట్ హోదా కల్పించి కీలక బాధ్యతలు అప్పగించాలని బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సొనబోయిన రామారావు అన్నారు. రాజమహేంద్రవరంలో సంఘ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు, అధికారులకు కీలక బాధ్యతలు అప్పగించడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులకు కేబినెట్ హోదా కల్పిస్తే పుష్కరాలను చక్కదిద్దగలరన్నారు. సమావేశంలో సంఘం వైస్ చైర్మన్ ఎల్‌వీ ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు డి.జార్జి ఆంటోని, బత్తిన ప్రసాద్, ఉప్పిడి గంగాధర్, గుత్తుల సుబ్రహ్మణ్యం, గొర్సా తాతబ్బాయి పాల్గొన్నారు.

### రేపు టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపిక పోటీలు

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా టే బుల్ టెన్నిస్ జట్ల ఎంపికకు ఆదివారం గౌతమి టేబుల్ టెన్నిస్ అకాడమీలో పోటీలు నిర్వహిస్తామని అధ్యక్షుడు జేవీవీ అప్పారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 21, 21, 23 తేదీల్లో కాకినాడలో జరిగే అంతర్ జిల్లా అండ్ స్టేట్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తారన్నారు. పోటీల్లో పాల్గొనదలచినవారు తమ పేర్లను 93475 86233 నెంబర్‌కు కాల్ చేసి నమోదు చేసుకోవాలని అప్పారెడ్డి చెప్పారు.

### రోగులకు పండ్లు పంపిణీ

కొవ్వూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు శుక్రవారం పంపిణీ చేశారు. స్థానిక టీడీపీ నాయకుడు సూర్యదేవర రంజిత్ పుట్టిన రోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమం చేపట్టారు. అలాగే రంజిత్ నివాసంలో నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్‌చేశారు. అల్లూరి విక్రమాదిత్య, మద్దిపట్ల శివరామకృష్ణ, దాయన రామకృష్ణ, ఎంపీపీ కాకర్ల నారాయుడు, మద్దిపాటి సత్యనారాయణ, జొన్నలగడ్డ శ్రీనివాస్, మద్దిపట్ల సురేష్, గారపాటి శ్రీదేవి, తోరం నగేష్, బోడపాటి ముత్యాలరావు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, పెనుమాక జయరాజు, తదితరులు రంజిత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.